ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అనకాపల్లి
జిల్లా వార్తలు
మంగళవారం 15 ఏప్రిల్ 2025



ఆర్ఏఆర్ఎస్‌లో షుగర్ బీట్ సాగు

- ప్రయోగాత్మకంగా చేపట్టిన శాస్త్రవేత్తలు
- చెరకు సాగుకు ప్రత్యామ్నాయంగా ప్రోత్సాహం
- 'ఆంధ్రజ్యోతి'తో ప్రధాన శాస్త్రవేత్త ఆదిలక్ష్మి

అనకాపల్లి అగ్రికల్చర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన షుగర్ బీట్ (చక్కెర దుంపలు) పంట సాగు ఆశాజనకంగా ఉందని చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.ఆదిలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ, పంచదార, ఇథనాల్ తయారీకి ఉపయోగపడే షుగర్ బీట్ సాగుకు రాష్ట్రంలో ఏఏ ప్రాంతాలు అనువైనవో తెలుసుకునేందుకు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్నట్టు చెప్పారు. చల్లని వాతావరణంలో బాగా పెరిగే ఈ పంట ఆరు నెలల్లోనే కోతకొస్తుందని, అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్‌లో ఎల్6 రకాన్ని నాటామని పేర్కొన్నారు. పంట సాగు, యాజమాన్య పద్ధతులపై పరిశీలనలు జరుపుతున్నామని చెప్పారు. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే పంచదారలో 20 శాతం షుగర్ బీట్ నుంచే వస్తున్నదని పేర్కొన్నారు. లఖ్‌నవూలోని భారత చెరకు పరిశోధనా సంస్థ (ఐఐఎస్ఆర్) షుగర్ బీట్ పలు వంగడాలను రూపొందించి పరిశోధనలు జరుపుతున్నట్టు ఆమె వివరించారు. చెరకు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతున్నందున చెరకు స్థానంలో షుగర్ బీట్ సాగును ప్రోత్సహించడం వల్ల ప్రయోజనం వుంటుందని డాక్టర్ ఆదిలక్ష్మి తెలిపారు.



ఆర్ఏఆర్ఎస్‌లో షుగర్ బీట్ పంట. (ఇన్‌సెట్‌లో) షుగర్ బీట్ దుంప

ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ఉద్యోగులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని దేశానికి ఆయన చేసిన సేవలను.. ముఖ్యంగా నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని కొనియాడారు.



అనకాపల్లి నెహ్రూచౌక్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి వంగలపూడి అనిత, ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

చాపకింద నీరులా బాణసంచా తయారీ

- జిల్లాలో 40కిపైగా అనుమతులు లేని కేంద్రాలు
- ఎన్‌వోసీలు ఉన్నవి ఆరు మాత్రమే!
- న్యాయస్థానం అనుమతితో కొంతమంది నిర్వహణ
- ప్రభుత్వ శాఖల్లో కొరవడిన స్పష్టత

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని పలు మండలాల్లో అనుమతులు లేకుండా బాణ సంచా తయారీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అధికారుల నివేదికల ప్రకారం జిల్లాలో తహసీల్దార్లు, ఆర్డీఓల అనుమతులు పొందిన బాణసంచా తయారీ కేంద్రాలు ఆరు మాత్రమే వున్నాయి. మరో నాలుగు బాణసంచా విక్రయ కేంద్రాలు వున్నాయి. వీటికి 2026 వరకు అధికారులు లైసెన్స్‌లు ఇచ్చారు.

ప్రతి బాణసంచా తయారీ కేంద్రానికి ఏటా అగ్నిమాపక, పోలీసు, పర్యావరణ, పంచాయతీ అధికారుల నుంచి నిరభ్యంతర పత్రాలు (ఎన్‌ఓసీ) పొందాలి. కానీ జిల్లాలో ఎటువంటి అనుమతులు పొందకుండా 40కిపైగా బాణసంచా తయారీ కేంద్రాలు నిర్వహిస్తున్నట్టు తెలిసింది. స్థానికంగా జరిగే శుభకార్యాలు, ఉత్సవాలు, అంతిమయాత్రలు వంటి కార్యక్రమాలకు ఆయా కేంద్రాల నిర్వాహకులు బాణసంచా సరఫరా చేస్తుంటారు. ఈ కేంద్రాల వల్ల కనీస భద్రతా ప్రమాణాలు పాటించడంలేదు.

బాణసంచా కేంద్రాలపై కొరవడిన స్పష్టత

కాగా జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయన్న దానిపై సంబంధిత శాఖల అధికారుల్లో స్పష్టత కొరవడింది. జిలాలో అనుమతులు పొందిన బాణసంచా తయారీ కేంద్రాలు, అమ్మకాల కేంద్రాలు ఎన్ని ఉన్నాయనే వివరాలు అధికారుల వద్ద లేవు. బాణసంచా కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు ఎక్స్‌ప్లోజివ్స్ విభాగం నుంచి వస్తాయిని, వాటిని స్థానిక ఆర్డీవోలు పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాల పునర్విభజనకు ముందు 2021లో కొంతమంది బాణసంచా తయారీ కేంద్రాల ఏర్పాటుకు 2026 వరకు అనుమతులు పొంది వాటిని కొనసాగిస్తున్నారు. జిల్లాల పునర్విభజన తరువాత అనకాపల్లి జిల్లా పరిధిలో 22 బాణసంచా తయారీ కేంద్రాలకు అధికారులు ఎన్‌ఓసీలు జారీ చేయలేదు. దీంతో పలువురు కోర్టుకు వెళ్లి స్టేటస్‌కో ఉత్తర్వులు తెచ్చుకొన్నారు. ఈ కారణంగా జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రాలు ఎన్ని వున్నాయన్న సమాచారం అధికారుల వద్ద లేదు. జిల్లాలో ప్రస్తుతం ఆరు బాణసంచా తయారీ కేంద్రాలకు మాత్రమే అధికారులు ఎన్‌వోసీలు ఇచ్చినట్టు తెలిసింది. మరో 40 కేంద్రాల వరకు కోర్టు ఆదేశాలతో, లేదా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్టు తెలిసింది.

బాణసంచా కేంద్రంలో నిబంధనల ఉల్లంఘన

పరిమితికి మించి మందుగుండు సామగ్రి, రసాయనాలు నిల్వ

అనుమతి ఇచ్చింది 15 కిలోలు.. ప్రమాదం జరిగినప్పుడు ఉన్నది 100 కిలోలు

- నైపుణ్యం లేని కార్మికులతో బాణసంచా తయారీ పనులు
- పనిచేయని అగ్నిమాపక పరికరాలు
- కైలాసపట్నం పేలుడుపై అధికారులు ప్రాథమిక అంచనా

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోవడానికి నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించడమేనని అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. పరిమితికి మించి మందుగుండు సామగ్రి, రసాయనాలు నిల్వ చేయడం, నైపుణ్యం లేని కార్మికులతో బాణసంచా తయారు చేయించడం, సరైన వెంటిలేషన్ లేకపోవడం, అగ్నిమాక పరికరాలు పనిచేయక పోవడం ప్రధాన కారణాలుగా అధికారులు భావిస్తున్నారు.



కైలాసపట్నంలో ఆదివారం పేలుడు సంభవించిన బాణసంచా తయారీ కేంద్రం డ్రోన్ వ్యూ

కైలాసపట్నంలో లక్ష్మీ గణేశ్ ఫైర్‌వర్క్స్ పేరుతో నిర్వహిస్తున్న బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మందికి తీవ్రగాయాలైన విషయం తెలిసిందే. ఈ కేంద్రానికి 2026 వరకు అనుమతులు మంజూరు చేసిన అధికారులు.. భద్రతా ఏర్పాట్లు విషయంలో పెద్దగా పట్టించుకోకపోవడంతో భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చింది. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించడంతో అధికారులు రంగంలోకి దిగారు. బాణసంచా తయారీలో ఉపయోగించే రసాయనాలు, పాత యంత్రాలు, షెడ్లకు సరైన వెంటిలేషన్ లేకపోవడం, అగ్నిమాక పరికరాలు అందుబాటులో లేకపోవడం ప్రమాదానికి కారణాలని ప్రాథమికంగా అంచనా వేసినట్టు తెలిసింది. బాణసంచాను చిన్నపాటి గదిలో తయారు చేస్తున్నారు. ఇక్కడ అనుమతించిన దానికన్నా ఎక్కువ మొత్తంలో ముడిపదార్థాలు, ప్రమాదకర రసాయనాలు వున్నట్టు ప్రాథమిక విచారణలో అధికారులు గుర్తించారు. అనుమతుల ప్రకారం ఇక్కడ 15 కిలోల మందుగుండు మాత్రమే నిల్వ వుండాలి. కానీ ప్రమాదం జరిగిన సమయంలో సుమారు 100 కిలోల రసాయనాలు, ముడి పదార్థాలు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. శిక్షణ పొందిన, నిపుణులైన కార్మికులే బాణసంచా తయారు చేయాలి. కానీ ఫైర్ వర్క్స్ నిర్వాహకులు నైపుణ్యం, సరైన అనుభవం లేని కార్మికులను నియమించుకుని, రోజువారి రూ.300 నుంచి రూ.500 వరకు కూలి చెల్లిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మందికిపైగాపనిలో ఉన్నారని, వీరిలో ఎనిమిది మంది మృతిచెందగా, మరో ఎనిమిది మంది తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. అయితే మరో 14 మంది కార్మికులు ప్రాణాలతో బయటపడ్డారని తెలిసింది.



పేలుడు సంభవించిన బాణసంచా కేంద్రం (ఫైల్)

పొట్ట నింపుతున్న వృత్తే ప్రాణాలు తీసింది!

- బాణసంచా తయారీ కేంద్రం నిర్వాహకుల ఇంట తీవ్ర విషాదం
- ప్రమాదంలో మామ, అల్లుడు మృతి, మరో అల్లుడి పరిస్థితి విషమం

కోటవురట్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేయడం ప్రమాదకరమని తెలిసినా.. కుటుంబ పోషణ కోసం వెళ్లకతప్పలేదు. దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్టుగానే.. వారి బతుకులు అర్థంతరంగా తెల్లారాయి. పొట్ట నింపుతున్న వృత్తే ప్రాణలు తీసింది. కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని ... మిగతా 8వ పేజీలో

మామ, అల్లుడి మృతి, చావుబతుల మధ్య మరో అల్లుడు

చౌడువాడ గ్రామానికి చెందిన సేనాపతి బాబురావుకు అప్పికొండ తాతబ్బాయి (పల్లయ్య), జానకిరామ్ అల్లుళ్లు. జానకిరామ్ తన తోడల్లుడు తాతబ్బాయి వ్యవసాయం భూమిలో బాణసంచా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అతని పేరు మీదనే నడుపుతున్నాడు. పేలుడు ప్రమాదంలో బాబురావు, తాతబ్బాయి మృత్యువాతపడగా, జానకిరామ్ తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు.



మృతిచెందిన తాతబ్బాయి భార్య నాగలక్ష్మి (ఎడమ), తీవ్రంగా గాయపడిన జానకిరామ్ భార్య అమరావతి (కుడివైపున)

తండ్రి మరణంతో ప్రశ్నార్థకంగా పిల్లల ఉన్నత విద్య

కోటవురట్ల మండలం రాజుపేట గ్రామానికి చెందిన సంగరాతి గోవిందకు భార్య జయలక్ష్మి, కుమార్తె లహరి, కుమారుడు మహేశ్ వున్నారు. పిల్లలను బాగా చదివించాలన్న ఉద్దేశంతో గోవింద బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేస్తుండగా, భార్య అచ్యుతాపురం సెజ్‌లోని అధిస్తాన్ (బ్రాండిక్స్) కంపెనీలో పనిచేస్తున్నది. వచ్చేకొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ పిల్లలను చదివిస్తున్నారు. కుమార్తె బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుండగా, కుమారుడు సెకండియర్ పరీక్షలు రాసి శనివారం విడుదలైన ఫలితాల్లో 85 శాతం మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. ఇతను కూడా ఇంజనీరింగ్ చేయాలనుకున్నాడు. ఇంతలోనే బాణసంచా కేంద్రంలో పేలుడు సంభవించి తండ్రిని కోల్పోయారు. దీంతో పిల్లల ఉన్నత విద్య ప్రశ్నార్థకంగా మారింది.



మృతుడు సంగరాతి గోవింద కుమార్తె లహరి, కుమారుడు మహేశ్

చేనేతకు ఆదరణ లేక..

మండలంలోని చౌడువాడకు చెందిన గుంపిన వేణుబాబు పదేళ్లుగా బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేస్తున్నాడు. వాస్తవంగా ఇతనిది చేనేత కుటుంబం. కానీ చేనేత వృతికి ఆదారణ లేకపోవడంతో కుటుంబ పోషణకోసం ఇక్కడ పనిలో చేరాడు. భార్య దేవి ఇంటి వద్దనే వుంటుంది. కుమారుడు బాలసాయి కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్ 9వ తరగతి చదువుతున్నాడు. వేణుబాబు ఆకస్మిక మృతి వీరిని ఇబ్బందుల్లోకి నెట్టివేసింది.



వేణుబాబు మృతితో విషాదంలో భార్య, కుమారుడు

టీచర్ల బదిలీలకు రంగం సిద్ధం

- నెలాఖరులో హెచ్‌ఎంల బదిలీలు
- వచ్చే నెలలో స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు
- అనంతరం బదిలీలు
- ఉమ్మడి జిల్లాలో 1,000 నుంచి 1,200 మందికి స్థానచలనం

విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలకు పాఠశాల విద్యా శాఖ రంగం సిద్ధం చేస్తోంది. పదోన్నతులకు ఇప్పటికే సీనియారిటీ జాబితా రూపొందించిన విద్యా శాఖ వాటిపై పలు దఫాలుగా అభ్యంతరాలు స్వీకరించింది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాపరంగా తయారుచేసిన సీనియారిటీ జాబితాపై ఇంకా పలు ఆరోపణలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా జడ్పీ పరిధిలో స్కూల్ అసిస్టెంట్లు, హెచ్ఎం పదోన్నతుల కోసం రూపొందించిన జాబితాలపై, ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంల పదోన్నతుల జాబితాపై అభ్యంతరాలు తెలిపేందుకు ఈనెల 19వ తేదీ గడువిచ్చారు. అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వాటిని పరిష్కరించనున్నారు. ఈ నెలాఖరున ఉమ్మడి జిల్లాలో హెచ్ఎం లకు బదిలీలు ఉంటాయి. ఆ తరువాత వచ్చే నెలలో పోస్టుల ఖాళీల (సుమారు 30 వరకూ ఉన్నాయి) మేరకు స్కూల్ అసిస్టెంట్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్‌ఎంలుగా పదోన్నతులు ఇవ్వనున్నారు. ఆ తరువాత స్కూలు అసిస్టెంట్ టీచర్ల బదిలీలు చేపడతారు. అనంతరం సెకండరీ గ్రేడ్ టీచర్లకు స్కూల్ ... మిగతా 8వ పేజీలో

మత్స్యకారులకు భరోసా

- సముద్రంలో వేట నిషేధ సమయంలో రూ.20 వేల చొప్పున భృతి
- ఒకేసారి రెట్టింపు చేసిన కూటమి ప్రభుత్వం
- ఎన్నికల హామీని నిలుపుకున్న పాలకులు
- జిల్లాలో గత ఏడాది 2,168 మంది లబ్ధిదారులు
- ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం
- నేటి నుంచి జూన్ 14 వరకు సముద్రంలో చేపల వేటకు విరామం



అచ్యుతాపురం మండలం పూడిమడక తీరంలో మత్స్యకారుల బోట్లు

అచ్యుతాపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సముద్రంపై వేట సాగించే మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక పండగ చేయనుంది. తాము అధికారంలోకి వస్తే.. సముద్రంలో చేపల వేటపై నిషేధ సమయంలో ఇస్తున్న పరిహారాన్ని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. గత ప్రభుత్వంలో వేట నిషేధ కాలం పూర్తయిన తర్వాత మత్స్యకారులకు పరిహారాన్ని అందజేసేవారు. కానీ ఈ ఏడాది ముందుగానే పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికారులు తెలిపారు.

సముద్రంలో రొయ్యలు, చేపలు, ఇతర ఇతర సముద్ర జాతులకు వేసవి కాలం పునరుత్పత్తి సమయం. ఏడాదిలో పది నెలలపాటు సముద్రంలో వేట సాఫీగా సాగాలంటే రెండు నెలలపాటు వేటకు విరామం ఇవ్వాలి. మత్స్య సంపద గుడ్లు పెట్టే సమయంలో వాటికి భంగం కలిగించకుండా వుండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొనేళ్లుగా సముద్రంలో వేట నిషేధాన్ని అమలు చేస్తున్నారు. గతంలో 40 రోజులు ఉండే ఈ నిషేధ సమయాన్ని 60 రోజులకు పెంచారు. పదేళ్ల క్రితం వరకు చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు భృతికోసం బియ్యం ఉచితంగా ఇచ్చేవారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యానికి బదులు రూ.2 వేల చొప్పున నగదు ఇవ్వడం ప్రారంభమైంది. తర్వాత రూ.4 వేలకు పెంచారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిని రూ.10 వేలకు పెంచారు. తాము అధికారంలోకి వస్తే చేపల వేట నిషేధ సమయంలో ఒక్కో మత్స్యకారునికి రూ.20 వేల చొప్పున పరిహారం అందజేస్తామని గత ఏడాది ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నాయకులు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించారు. దీంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో సముద్ర తీరం వెంబడి ... మిగతా 8వ పేజీలో

ఒత్తిడి కారణంగానే పేలుడు

- బాణసంచా తయారీ కేంద్రం ఘటనపై ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడి

కోటవురట్ల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బాణసంచా తయారు చేస్తున్న క్రమంలో ఏర్పడిన ఒత్తిడి కారణంగానే పేలుడు సంభవించినట్టు తమ ప్రాథమిక విచారణలో వెల్లడైందని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా చెప్పారు. సోమవారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ, షార్ట్ బాక్సుల్లో కార్మికులు కెమికల్స్‌తో మందుగుండు కూరుతుండగా నిప్పురవ్వలు చెలరేగి అక్కడ ఉన్న ముడిసరకు, తయారీ చేసిన బాణసంచాకు అంటుకుని భారీ విస్ఫోటనం సంభవించిందన్నారు. పెద్దఎత్తున మంటలు రావడంతో తొలుత స్థానికులు ఎవరూ అక్కడకు వెళ్లడానికి సాహసించలేకపోయారన్నారు. పోలీసులు అప్రమత్తమై ... మిగతా 8వ పేజీలో



మీడియాతోఓ మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్ సిన్హా

అంబేడ్కర్ ఆదర్శనీయులు

» రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత... » వాడవాడలా ఘనంగా జయంతి వేడుకలు


నక్కపల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న హోం మంత్రి అనిత


అచ్యుతాపురంలో అంబేడ్కర్‌కి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్


ఎలమంచిలిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, ఎంపీపీ గోవింద్, తదితరులు

నక్కపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కాలనీలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చదువును మించిన సంపద, గుర్తింపు మరొకటి లేదని నిరూపించిన మహానుభావుడు అంబేడ్కర్ అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్, అబద్ధం, లాలం కాశీనాయుడు, కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, వైబోయిన రమణ, కొప్పిశెట్టి బుజ్జి, బీజేపీ నాయకుడు కోసూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైస్ ఎంపీపీ వీసం నానాజీ, వైసీపీ నేత వీసం రామకృష్ణ, టీడీపీ నేత కొప్పిశెట్టి వెంకటేశ్, బీజేపీ నాయకులు పోలినాటి నానాజీ, కొల్నాటి అప్పారావు, శానాపతి సూర్యారావు, చిట్టూరి బాబూరావు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయం వద్ద జడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, ఉపసర్పంచ్ వీసం రాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఉపమాకలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సెక్రటరీ జయప్రకాశ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. రేబాకలో కూటమి నాయకులు కరణం సూరిబాబు, సాదిరెడ్డి వరప్రసాద్, గంట్యాడ రమేశ్, శానాపతి విజయ్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. దేవవరంలో నిర్వహించిన కార్యక్రమంలో బీ యేసయ్య, గ్రామ పెద్దలు గొర్ల నర్సింహమూర్తి, దండుబలరామరాజు, కొరిమి గణపతి, రమణ,శివ పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్‌లో..

మండలంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గుంటపల్లి, సత్యవరం, మంగవరం, మాసాహెబ్‌పేట, గోపాలపట్నం, శ్రీరాంపురం, పెదరాంభద్రపురం, అరట్లకోట, తదితర గ్రామాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుంటపల్లిలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ జీవితమే ఓ స్ఫూర్తి అన్నారు. శ్రీరాంపురంలో సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు పల్లి దుర్గ, దళిత నాయకులు, యువకులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో..

మండలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం రాంబిల్లి, వాడనర్సాపురం, లాలంకోడూరు, కొత్తూరు, మామిడివాడ, వెల్చూరు, పంచదార్ల, దిమిలి నేవీ కాలనీ, పెదకలవలాపల్లి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జనసేన మండల అధ్యక్షుడు పప్పల నూకన్నదొర, సీపీఎం మండల కార్యదర్శి జి.దేముడునాయుడు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేవీ కాలనీలో ఎస్ఐ నాగేంద్ర, మామిడివాడ ఎస్సీ కాలనీలో జనసేన పార్టీ యువ నేత బద్ది మహేష్, గ్రామ సర్పంచ్ ఎం.అప్పలనర్స, టీడీపీ నేత కె.ఈశ్వరరావు అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. రాంబిల్లి ఎఫ్‌టీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో వాడనర్సాపురం మాజీ సర్పంచ్ చింతకాయల ఎర్రయ్య, కొత్తపట్నం సర్పంచ్ చోడిపల్లి సత్యనారాయణ, ఎరిపిల్లి చిట్టిబాబు, ఆర్‌వైడీఎస్ కార్యదర్శి ఎస్.నూకరాజు, మత్స్యకార నేతలు పాల్గొన్నారు. కొత్తూరు ఎస్సీకాలనీలో దళిత సేవసేన అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు జేసీ రామకృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.

అచ్యుతాపురం రూరల్‌లో..

మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని మల్లవరంలో అంబేడ్కర్ సేవాసంఘం అధ్యక్షుడు బీలా అప్పారావు నాయకత్వంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిమ్మరాజుపేటలో బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి కర్రి ఆదిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి సందర్భంగా యర్రవరం, కొండకర్ల, హరిపాలెం, ఎం.జగన్నాథపురం గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి.


పాయకరావుపేట రూరల్: గుంటపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గెడ్డం బుజ్జి


రాంబిల్లి: మామిడివాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జనసేన, టీడీపీ నేతలు

పాయకరావుపేటలో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, నాయకులు బొంది కాశీవిశ్వనాథం, పల్లా విలియంకేరి, చింతకాయల రాంబాబు, లెక్కల గోవిందు, మలిపెద్ది వెంకటరమణ, సూరా సుబ్రహ్మణ్యం, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, కోనంకోట సత్తిబాబు, తదితరులలు పాల్గొన్నారు. పాతపంచాయతీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, ఇంజరపు సూరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కువల కుమార్, సీహెచ్.పేర్రాజు, ఐఎస్.మూర్తి, ఎం.నాగరాజు పాల్గొన్నారు. కంటోన్మెంట్ ఏరియాతోపాటు పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు దళిత నాయకుడు గారా ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి జడ్పీటీసీ సభ్యులు లంక సూరిబాబు, వైసీపీ నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత పంచాయతీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఆర్ఎస్ఎస్ నాయకులు మాలపాటి శ్రీనివాసరెడ్డి, రాపర్తి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కట్టా వీరబాబు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి డీబీపీ జిల్లా అధ్యక్షుడు దువ్వాడ దావీదు, రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్.రాధాకృష్ణ, బోడపాటి లక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అచ్యుతాపురంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, దుప్పితూరులో రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుప్పితూరులో ప్రగడ నాగేశ్వరరావు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో బీజేపీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన సన్యాసినాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు జనపరెడ్డి నర్సింగరావు, బైలపూడి శ్రీరామదాసు, దేశంశెట్టి శంకరరావు, ద్వారపురెడ్డి బాపూజీ తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము, అచ్యుత విద్యాసంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరారావు, అచ్యుతాపురం మాజీ సర్పంచ్ రెడ్డి అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో..

రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేడ్కర్ జయంతిని మునిసిపాలిటీతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని దిమిలి రోడ్డు జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, టీడీపీ నేతలు, ఎంపీపీ బోదెపు గోవింద్, వైసీపీ నేతలు, దళిత సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసాదరాజు, వైస్ చైర్మన్ ఆరెపు గుప్తా, కౌన్సిలర్లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ రోడ్డులో దళిత నేతలతో కలిసి టీడీపీ నేత కొరారు సాంబ, సోమలింగపాలెంలో నేతలు కర్రి ఝాన్సీ, యల్లపు గోపీ, సమర శ్రీను, దళిత నేతలు, నెహ్రూనగర్, తదితర ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏటికొప్పాక, పీఎన్ఆర్‌పేట, పురుషోత్తపురం తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో అంబేడ్కర్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం పూలమాల వేసి నివాళులర్పించారు. గుడివాడలో అంబేడ్కర్ చిత్రపటానికి టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఎన్. వెంకటరాజు, తిమ్మాపురంలో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ధర్మవరం అగ్రహారం జడ్పీ హైస్కూల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ, వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదగుమ్ములూరులో రిటైర్డు ఉపాధ్యాయుడు సింహాచలంను ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కేకేఎల్ఎన్ ధర్మారావు, మండల నేతలు సన్మానించారు. గోకులపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పీఆర్‌టీయూ మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సియ్యాదుల అచ్యుత్, బండి నాగేశ్వరరావు, వెదుళ్ల బంగారి, సియ్యాదుల షెడ్రక్, కర్రి భాను, కోరిబిల్లి లోవరాజు, ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

మునగపాకలో..

మండలంలో మునగపాక, నాగులాపల్లి, గణపర్తి తదితర గ్రామాల్లో బీఆర్.అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో కూటమి శ్రేణులు దాడి ముసిలినాయుడు, దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, బద్దెం సూర్యనారాయణ, కర్రి సాయికృష్ణ, బీలా లక్ష్మణరావు, పెంటకోట విజయ్, దాడి శివ తదితరులు పాల్గొన్నారు. గణపర్తి గ్రామంలో సర్పంచ్ చదరం నాయుడు అధ్యక్షతన అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

కోటవురట్లలో..

కోటవురట్ల శివారు రాట్నాలపాలెం పాఠశాల వద్ద అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే దళిత నాయకులు బుకా యేసు, గారా ఆనందరావు, ఎం.కృష్ణప్రసాద్, బుకా యేసుదాసు, సాందీప్‌రాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కైలాసపట్నం, జల్లూరు, పాములవాక, కే వెంకటాపురం, తంగేడు, యండపల్లి గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.


పాయకరావుపేట టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


అచ్యుతాపురం మండలం దుప్పితూరులో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు


కోటవురట్ల మండలం రాట్నాలపాలెంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న దళిత నేతలు

వైభవంగా అయ్యప్పస్వామి ఊయల సేవ


అన్నమయ్య గీతాలను ఆలపించిన మహిళలు

మునగపాక, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం ఊయల సేవ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం ఆవరణలో పడిమెట్లు వద్ద ఊయల సేవ పూజా కార్యక్రమాన్ని చేశారు. అన్నమయ్య స్వరతరంగిణి, కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు ప్రముఖులు అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు.

కెమికల్స్ రాపిడితోనే ప్రమాదం : డీజీ ప్రతాప్

కోటవురట్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కార్మికులు కెమికల్స్ వాడకంలో రాపిడి వలనే ప్రమాదం జరిగే అవకాశం ఉందని అగ్నిమాపక శాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ అన్నారు. మండలంలోని కైలాసపట్నంలో ఆదివారం బాణసంచా కేంద్రంలో జరిగిన పేలుడుతో సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. బాణసంచా కేంద్రం నడుపుతున్న రమణను రప్పించి ప్రమాదం ఎలా జరిగిందో ఆరా తీశారు. సామగ్రి తయారీ చేసే కెమికల్స్ వినియోగం, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు, తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధ్యయనం చేశారు. ఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఊరికి దూరంగా పొలాల్లో ఉండడం ప్రజలు అదృష్టవంతులయ్యారన్నారు. లేదంటే ప్రాణనష్టం మరింత పెరిగేదన్నారు. బీడీలు కాల్చుడం, మద్యం సేవించడం, సిబ్బంది నిర్లక్ష్యం వంటి కారణాలతో ఇటువంటి ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని, కాని ఇక్కడ కేంద్రం నిర్వాహకులు కార్మికులతో కలిసి పనిచేయడం వల్ల అటువంటివి జరగలేదన్నారు. బాణసంచా తయారీ యూనిట్లు దగ్గరగా ఉండడంతో ప్రమాద తీవ్ర పెరిగిందన్నారు. రాష్ట్రంలో బాణసంచా తయారీ కేంద్రాలు ఉమ్మడి గోదావరి జిల్లాలు, అనకాపల్లి, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బాణసంచా కేంద్రాలను తనిఖీలు చేసి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాణసంచా తయారీ కేంద్రాల డిజైన్‌ల్లో మార్పులు తీసుకు వచ్చి విశాలమైన స్థలాల్లో ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. రెండు,మూడు ఎకరాలు ఉంటేనే బాణసంచా తయారీ కేంద్రాలకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఆయనతోపాటు జిల్లా అదనపు ఎస్పీ, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


కర్రలు పరిశీలిస్తున్న డీజీ మాదిరెడ్డి ప్రతాప్

పేటసూదిపురం చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

» స్థానిక టీడీపీ నేత ఆధ్వర్యంలో మట్టి దందా

» పట్టించుకోని అధికారులు

ఎస్.రాయవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మండలంలోని పేటసూదిపురం చెరువులో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు మట్టి అక్రమ తవ్వకాలు చేపట్టారు. ఎక్స్‌కవేటర్‌తో చెరువులో మట్టి తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద గల పొలంలోకి తరలించి నిల్వ చేశారు. ఆ గ్రామానికి చెందిన ఓ టీడీపీ నేత ఆధ్వర్యంలో మట్టి అక్రమ తవ్వకాలు జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. నూకాంబిక అమ్మవారి ఆలయం వరకు రోడ్డు నిర్మిస్తున్నానని చెప్పి చెరువులో మట్టి తవ్వకాలు చేశారని, కానీ తాను కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు వేసిన భూమి పక్క నుంచి రోడ్డు నిర్మించడం కోసం చెరువు మట్టిని తరలిస్తున్నట్టు స్థానికులు పలువురు తెలిపారు. ఇటీవల వెలంపాలెం కొండ సమీపంలో గ్రావెల్ దందా జరిగిన సంగతి తెలిసిందే.. అదేవిధంగా పేటసూదిపురం చెరువులో మట్టి తవ్వకాలు జరిగాయి. అయినా రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో జరుగుతున్న మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


పేటసూదిపురం చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టిన దృశ్యం

మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు

» అమీనా భాను, ఇరిగేషన్ ఏఈ

పేటసూదిపురం చెరువులో మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. రాత్రి సమయంలో దొంగతనంగా మట్టి అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. చెరువులో తవ్వకాలు చేపట్టిన ప్రాంతాలను పరిశీలించి, మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటాం.

క్షతగాత్రులను పరామర్శించిన కంబాల జోగులు

కోటవురట్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కైలాసపట్నం బాణసంచా కర్మాగారంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సాగి సీతబాబు పరామర్శించారు. సోమవారం విశాఖపట్నం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా చోడమాంబిక సారె ఊరేగింపు


చోడమాంబిక అమ్మవారి సారెను ఊరేగిస్తున్న భక్తులు

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రసిద్ధి చెందిన చోడపల్లి చోడమాంబిక అమ్మవారి సారె ఊరేగింపు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి సిద్ధం చేసిన నైవేద్యాలను గ్రామంలో ఊరేగించారు. మంగళవారం ఆలయం వద్ద జాతర ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్త కర్రి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు వడిశల సన్యాసిరావు, కర్రి రమణ, కాకి అవతారం పాల్గొన్నారు.

ఇంటర్‌లో జిల్లా టాపర్‌కి అభినందనలు

అచ్యుతాపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక కైట్స్ కాలేజీలో 988/1000 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచిన పి. సుప్రియను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యార్థులు జిల్లా టాపర్‌లుగా నిలవడం ఆనందదాయకమన్నారు. ఈకార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, అడిగర్ల శంకరరావు, విల్లూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగడను పరామర్శించిన విజయకుమార్

అచ్యుతాపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావుని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సోమవారం అచ్యుతాపురంలో గల తన నివాసంలో పరామర్శించారు. ప్రగడ కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి జన్మదినం


పూజలు చేస్తున్న దగ్గుపల్లి సాయిబాబా తదితరులు

పాయకరావుపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో అయ్యప్పస్వామి జన్మదినం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బృందావనంలోని దుర్గాలమ్మచెట్టు ఆలయంలో అయ్యప్పస్వామి వారికి విశేష పూజలు నిర్వహించగా.. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబాతో పాటు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చవితిన పండు, రామకృష్ణ, రాజు, మాధవ తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై విద్యార్థినులకు అవగాహన

పాయకరావుపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ జి.అప్పన్న ఆధ్వర్యంలో పలువురు మహిళా పోలీసులు సోమవారం పట్టణంలో శక్తి యాప్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థలతో పాటు పట్టణంలో పలు కూడళ్లలో మహిళలు, విద్యార్థినులను కలిసి స్వీయ రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు.

గ్రామసభలో అభివృద్ధి పనులు గుర్తింపు

మునగపాక, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తింపునకు గ్రామసభలు దోహదపడతాయని సర్పంచ్ దిమ్మల అప్పారావు అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం గ్రామసభ జరిగింది. గ్రామంలో చేయాల్సిన పలు అభివృద్ధి పనులపై తీర్మానం చేశారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులుతోపాటు కూటమి నాయకులు దాడి ముసిలినాయుడు, టెక్కలి పరశరాం తదితరులు పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు.

అగ్ని ప్రమాదంలో రెండిళ్లు దగ్ధం

నక్కపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముకుంద రాజుపేట ఎస్సీ కాలనీలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు కాలిబూడిదయ్యాయి. కొత్వాల నరసమ్మ, కె.లోవరాజుకు చెందిన ఇళ్లు అగ్ని కీలలకు ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో 2 తులాల బంగారు, ఇతర సామగ్రి కాలిపోవడంతో రూ. 5 లక్షలు ఆస్తినష్టం వుంటుందని బాధితులు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో బిచ్చగత్తె మృతి

నక్కపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సారిపల్లి వానిపాలెం హైవే జంక్షన్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక బిచ్చగత్తె మృతి చెందినట్టు ఎస్ఐ సన్నిబాబు సోమవారం చెప్పారు. విశాఖ నుంచి తునివైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని బంధువులు ఎవరైనా గుర్తించేందుకు వీలుగా 48 గంటలపాటు నక్కపల్లి మార్చురీలో భద్రపరుస్తామని చెప్పారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ఎలమంచిలి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆవరణలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను అగ్నిమాపక అధికారి రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి రోజులు కావడంతో ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

అందరివాడు రాముడు : సుందరపు


జ్యోతి ప్రజ్వలన చేసి రథయాత్రను ప్రారంభించిన విజయకుమార్

మునగపాక, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాముడు అందరివాడని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. మండలంలో అరబుపాలెం నుంచి ప్రారంభమైన శ్రీరామ రక్ష రథయాత్రను రెండోరోజు సోమవారం ఆయన ప్రారంభించారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ సారథ్యంలో రెండోరోజు రథయాత్ర వాడ్రాపల్లి, మూలపేట, పాటిపల్లి, మంగళవరపుపేట, తోటాడ, గవర్ల అనకాపల్లి తదితర గ్రామాల్లో కొనసాగింది.

మడుతూరులో యూకలిప్టస్ తోట దగ్ధం

అచ్యుతాపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మడుతూరులో మోటూరు త్రినాథస్వామి అనే రైతుకు చెందిన ఎకరాన్నర యూకలిప్టస్ తోట సోమవారం మధ్యాహ్నం అగ్నికి అహుతయింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తోటలో మంటలు ప్రారంభం కావడంతో రైతులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఎలమంచిలి అగ్నిమాపక సిబ్బంది వచ్చి సాయంత్రం నాలుగు గంటలకు మంటలను ఆర్పగలిగారు. ఈ ప్రమాదంలో రూ.ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. తనకు న్యాయం చేయాలని రైతు త్రినాథస్వామి కోరారు.


సబ్బవరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల


కశింకోటలో అంబేడ్కర్‌కు టీడీపీ నాయకుడు పీలా శ్రీకాంత్ అంజలి


అనకాపల్లి వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి బూడి తదితరులు..


అనకాపల్లి, కశింకోటలలో సీఐలు అశోక్‌కుమార్, స్వామినాయుడులు..

అంబేడ్కర్ స్ఫూర్తి.. ఆశయాలతో కీర్తి

▸▸ జయంత్యుత్సవంలో కీర్తించిన వక్తలు ▸▸ వాడవాడలా రాజ్యాంగ నిర్మాత చిత్రపటాలు, విగ్రహాల వద్ద నివాళులు


జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద డీఎస్పీ నివాళి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి పట్టణంలోని నెహ్రూచౌక్‌లో గల అంబేడ్కర్ విగ్రహానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్ఫూర్తిప్రదాత అంబేడ్కర్ అని, ఆయన ఆశయ సాధనకు అంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గవరపాలెం అంబేడ్కర్‌నగర్‌లో గల ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఎంసీ కాలనీ, భీమునిగుమ్మం తదితర ప్రాంతాల్లో జరిగిన అంబేడ్కర్ జయంతిలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద తనయుడు డాక్టర్ పీలా శ్రీకాంత్ పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. భీమునిగుమ్మం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు హాజరై అంబేడ్కర్‌కు అంజలి ఘటించారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పాల్గొన్నారు. అలాగే రత్నాకర్ లక్ష్మీదేవిపేట, మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో జరిగిన అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు ఎంజేవీఎస్ కుమార్, న్యాయవాదులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, దంతులూరి దిలీప్ కుమార్, మలసాల కుమార్‌రాజా, మందపాటి జానకిరామరాజు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక కళ్యాణి నర్సింగ్ హోమ్ మేడపై గల హాల్‌లో పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, విద్యార్థులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, మరిన్నిచోట్ల వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపారు.


అనకాపల్లిలోని భీమునిగుమ్మం జంక్షన్, అంబేడ్కర్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహాల వద్ద ఎమ్మెల్యే కొణతాల, మాజీ ఎమ్మెల్సీ బుద్ద, రత్నాకర్ నివాళి

కొత్తూరు : అనకాపల్లి జనసేన కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకు లు దూలం గోపి, తాడి రామకృష్ణ, సకల గోవింద, చదరం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రిక్షా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఎస్పీ అనకాపల్లి ఇన్‌చార్జి సూదికొండ మాణిక్యాలరావు, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

తుమ్మపాల : అంబేడ్కర్ జయంతిని తుమ్మపాలలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బవులవాడలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, మామిడిపాలెంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు మాకవరపు సత్యనారాయణ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనకాపల్లి రూరల్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. డీఎస్పీ శ్రావణి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్‌స్పెక్టర్లు బాల సూర్యారావు, విజయ్‌కుమార్, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, అనకాపల్లి రూరల్ పోలీసు స్టేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి రూరల్ సీఐ జి.అశోక్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఐ జి.రవికుమార్, ఏఎస్ఐ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట మండలంలో...

కశింకోట : మండల కేంద్రం కశింకోటలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బీసీ నేత పెదపాటి కళ్యాణి, సీఐ అల్లు స్వామినాయుడు, టీడీపీ నేత డాక్టర్ పీలా శ్రీకాంత్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నాయకులు వేగి గోపి, వేగి పాపారావు, తాకాశి కృష్ణ, వై.శ్రీను, గంగరాజు పాల్గొన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ డివిజన్ కార్యాలయంలోని అంబేడ్కర్ జయంతిలో ఆయన చిత్రపటానికి ఈఈ ఎస్.రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు.

పరవాడ మండలంలో...

పరవాడ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మపాలెం పంచాయతీ సమ్మంగిపాలెంలో ఆయన విగ్రహానికి సర్పంచ్ చింతకాయల సుజాత పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, ఎంపీటీసీ అర్జిల్లి దేవి, మైలపల్లి అప్పన్న, చింతకాయల అమ్మోరు, సూరాడ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ. బోనంగి పంచాయ బొద్దపువానిపాలెంలో అంబేడ్కర్ చిత్రపటానికి మాజీ సర్పంచ్ అట్టా సన్యాసిఅప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలుగు ఏపీఎం బి. రంగారావు, స్థానిక నాయకులు బొద్దపు వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సబ్బవరం మండలంలో...

సబ్బవరం : అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం భారతీయులందరికీ స్ఫూర్తి అని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక సాయినగర్ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. కూటమి నాయకులు గొర్లి రామునాయుడు, పీబీవీఎస్ఎన్ రాజు, బలిరెడ్డి అప్పారావు, గొల్ల అర్జునరావు, కర్రి కనకరాజు, దొడ్డి సూర్యప్రకాశరావు, బుర్రా జయరాజు తదితరులు పాల్గొన్నారు. మొగలిపురంలో వైసీపీ నాయకుడు గండి రవికుమార్, ఆరిపాకలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేశ్‌రాజ్, అంతకాపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మీనాయుడు, అమృతపురంలో దళిత నేత సామ్రాట్‌కుమార్ తదితరులు అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

న్యాయ విశ్వ విద్యాలయంలో...

సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఉప కులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు అధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ అడ్మిన్ వీఎస్ఎస్ శ్రీనివాస శర్మ ముఖ్య అతిథిగా హాజరూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇయన మాట్లాడుతూ అంబేడ్కర్ అంటే రాజ్యాంగం అని, రాజ్యాంగం అంటే అంబేడ్కర్ అని పేర్కొన్నారు. భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానతను రాజ్యాంగంలో పొందుపరచి దేశం ఒక సుస్థిరమైన దిశలో పురోగతిని సాధించేందుకు కావలసిన లక్ష్యాలను అంబేడ్కర్ రూపొందించారన్నారు. మరో అతిథి తూర్పుగోదావరి జిల్లా జడ్జి బి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంబేడ్కర్ తన అసమాన ప్రతిభతో దేశంలోని నిమ్న వర్గాలకు రాజ్యాంగ రక్షణ కలగజేశారన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. అనంతరం అతిథులను వీసీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వచంద్రనాథ్ మాదాసు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


హైకోర్టు రిజిస్ట్రార్ అడ్మిన్ శ్రీనివాస శర్మకు న్యాయ వర్సిటీ వీసీ జ్ఞాపిక ప్రదానం

అంబేడ్కర్ విగ్రహానికి ఆర్టీసీ కార్మికులు వినతి


అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న కార్మికులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : సమస్యలపై పలువురు ఆర్టీసీ కార్మికులు ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో సోమవారం పూల్‌బాగ్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న కార్మి కుల సమస్యలను పరిష్కరించాలని, సర్క్యులర్‌కు విరుద్ధంగా సస్పెన్షన్ చేసిన డ్రైవర్, కండక్టర్‌లను విధుల్లోకి తీసుకోవాలని, పనిష్మెంట్ విధానాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

నూకాంబికను దర్శించుకున్న కలెక్టర్

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూకాంబిక అమ్మవారిని సోమవారం కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవోషేక్ ఆయిషా, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎల్‌వీ గంగాధర శాస్త్రి, తదితర ప్రముఖులు దర్శించుకున్నారు. వీరికి ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను, ఆలయ అధికారులు స్వాగతం పలికి బాలాలయంలో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేశారు. అతిథులను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, ఆలయ ఈవో వెంపలి రాంబాబు, సామాజికవేత్త కాండ్రేగుల శ్రీరామ్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


నూకాంబిక సన్నిధిలో కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో ఆయిషా


గంగాధరశాస్త్రి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న నాగశ్రీను

నేడు బోయమాంబ పండుగ



పరవాడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : పి.బోనంగి పంచాయతీ వీఎల్ఎన్‌పురం ప్రజల ఆరాధ్య దేవత బోయమాంబ పండుగను మంగళవారం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి అమ్మవారి దర్శనాలు ప్రారంభం కానున్నాయి. రాత్రి ఏడు గంటల నుంచి పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

పరదేశమ్మ అనుపోత్సవం



సబ్బవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేం ద్రం సబ్బవరం శివారు ఆదిరెడ్డిపాలెంలో పరదేశమ్మ అనుపోత్సవం మంగళవారం జరగనుంది. ఈ సంద ర్భంగా వేకువ జాము నుంచి అమ్మవారికి విశేషపూజలు ప్రారంభం కానున్నాయి. మధ్యాహ్నం కోలాటం, సాము గరిడి, బల్ల వేషాలు, బాణసంచా కాల్పులతో అమ్మవారి ఊరేగింపు, అనుపోత్సవం జరుపుతామని నిర్వాహ కులు తెలిపారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

సబ్బవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : గొర్లివానిపాలెం సమీప కాలనీలో సోమవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి స్వామివారికి విశేష పూజలు జరిపారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసమారాధన ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, గ్రామ పెద్దలు గొర్లి అచ్చింనాయుడు, ఎంపీటీసీ గొర్లి చైతన్య, గండి దేముడు, తమరాన శివ, సబ్బవరపు త్రిమూర్తులు, గొర్లి నీలేశ్వరరావు, నెక్కల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

మరలమ్మ ఆలయంపై కలశ స్థాపన



సబ్బవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : పెదనాయుడుపాలెంలో మరలమ్మతల్లి ఆలయాన్ని పునర్నిర్మించిన సందర్భంగా సోమవారం కలశ స్థాపనను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అర్చకులు తేజశర్మ, జనార్దన శర్మ ఆధ్వర్యంలో చండీ హోమం, నవగ్రహ పూజ, బ్రహ్మ పూజ, యంత్ర పూజ వంటివాటిని జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గురుకుల పాఠశాలలో వక్తృత్వ పోటీలు

కశింకోట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : తాళ్లపాలెం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు సోమవారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తాళ్లపాలెం, తీడ గ్రామాల అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేసినట్టు ప్రిన్సిపాల్ జి.గ్రేస్ తెలిపారు.

బాణసంచా ప్రమాదంలో క్షతగాత్రులకు పరామర్శ


క్షతగాత్రులను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఆదివారం సంభవించిన బాణసంచా పేలుడు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

శ్మశానవాటికలో శివుని విగ్రహం ఆవిష్కరణ


శివుని విగ్రహావిష్కరణలో పాల్గొన్న కూటమి నేతలు

కొత్తూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : పిసినికాడ పంచాయతీ బీఆర్‌టీ కాలనీలో గల శ్మశానవాటికలో శివుని విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. సిరసపల్లి నూకరాజు కుటుంబ సభ్యుల రూ.లక్షా 50వేలు ఖర్చు ఈ విగ్రహాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మళ్ల శ్రీను, యల్లపు వెంకట్రావు, సరిసా భాస్కరరావు, పొలమరశెట్టి నూకరాజు, సూరిశెట్టి జగది, వేముల అప్పలరాజు, కాండ్రేగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు


పతకాలు సాధించిన అనకాపల్లి క్రీడాకారులు

కొత్తూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజోతి) : కృష్ణా జిల్లా గుడివాడలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు జరిగిన సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనకాపల్లి ప్రాంతానికి చెందిన పలువురు క్రీడాకారులు పతకాలు సాధించారు. కేవీఎస్ఎస్ ప్రసాద్, బాలసాయి చరణ్, లవకుమార్‌లు స్ట్రాంగ్ మెన్స్ అవార్డులు పొందారు. జె.లవకుమార్. కె.ప్రసాద్. బాల సాయిచరణ్, రాజా, ఎం.శ్రీను, ఎ.గణేశ్, కె.ప్రవళ్లిక బంగారు పతకాలు సాధించారు. అలాగే, కె.ప్రవీణ్, తులసీరావు, బీవీ రామకృష్ణ రజిత పతకాలను సొంతం చేసుకున్నారు. విజేతలను అనకాపల్లి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ కాండ్రేగుల శ్రీరాం, ప్రధాన కార్యదర్శి బి.బద్రీనాథ్ సోమవారం ఇక్కడ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నీల, కోశాధికారి వి.అజయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

'సోమవరంలో దళితులకు ఉచితంగా సౌర వెలుగులు'


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కశింకోట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోమవరం గ్రామంలో గల దళివాడలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీలందరికీ సౌర విద్యుత్ పలకలు ఉచితంగా ఏర్పాటు చేస్తానని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ప్రకటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సహకారంతో గ్రామంలో ఉన్న ఎస్సీ, ఎస్టీలందరికీ పీఎం సూర్యఘర్ పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, దళిత సంఘం నాయకులు, కూటమి నాయకులు మజ్జి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

▸▸ అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవంలో ఆర్ఎఫ్‌వో నిరంజన్‌రెడ్డి


అనకాపల్లిలో జెండా ఊపి వారోత్సవాలను ప్రారంభించిన ఆర్ఎఫ్‌వో నిరంజన్‌రెడ్డి


పరవాడ ఎన్టీపీసీలో వారోత్సవాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న సంస్థ జీఎం జానా తదితరులు


సబ్బవరంలో వారోత్సవాల ప్రారంభోత్సవంలో ఫైర్ ఆఫీసర్ సత్యరాజ్, తదితరులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమని అగ్నిమాపక శాఖ ప్రాంతీయ అధికారి (ఆర్ఎఫ్‌వో) నిరంజన్‌రెడ్డి అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను అనకాపల్లిలో సోమవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంతా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్‌వీ రమణ, అనకాపల్లి అగ్నిమాపక అధికారి పి.నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పరవాడ : సింహాద్రి ఎన్టీపీసీలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సంస్థ ఓఅండ్ఎం విభాగం జనరల్ మేనేజర్ జానా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్రమత్తతతోనే ప్రమాదాలను నివారించుకోవచ్చన్నారు. వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను ప్లాంట్ అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. తొలుత అమరవీరులకు అంతా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జీఎంలు, ఏజీఎంలు, సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సబ్బవరం : వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అంతా అప్రమత్తంగా ఉండాలని సబ్బవరం అగ్నిమాపక కేంద్రం అధికారి జీవీ సత్యరాజ్ అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను ఇక్కడ ప్రారంభించి మాట్లాడారు. అగ్ని ప్రమాదాల సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామీణులకు సూచించా లన్నారు. అనంతరం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


పాడేరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ దినేశ్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దార్, ఎంపీ తనూజారాణి,తదితరులు


పాడేరు రూరల్: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతదేవి


పాడేరు రూరల్: పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేద్దాం

» జయంతి వేడుకల్లో కలెక్టర్ దినేశ్‌కుమార్

పాడేరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ అన్నారు. అంబేడ్కర్ 134వ జయంతి వేడుకల్లో భాగంగా సోమవారం స్థానిక పాతబస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప రాజకీయ, అర్థికవేత్తతో పాటు సామాజిక సంస్కర్తని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల జీవితాలను మార్చాలనే ఆకాంక్షలతో జీవించిన మహా నేత అని అన్నారు. అందుకు ముందు ఉద్యోగులు, విద్యార్థులతో ఐటీడీఏ కార్యాలయం నుంచి పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి అరకులోయ ఎంపీ డాక్టర్ తనూజారాణి, సబ్‌కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన అరకు పార్లమెంటరీ ఇన్‌చార్జి వి.గంగులయ్య, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.మురళీ, సాంఘిక సంక్షేమ శాఖాధికారి జి.జనార్దనరావు, గిరిజన సంక్షేమ విద్యాశాఖ డీడీ ఎల్.రజని, తెలుగు యువత నియోజకవర్గ ఇన్‌చార్జి డి.వెంకటరమణ, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్‌లో..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్.హేమలతదేవి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్.లక్ష్మి, డాక్టర్.పాపరత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబ్బాయి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ నోడల్ అధికారి జి.గౌరీశంకరరావు, అధ్యాపకులు జి.భాస్కర్, జి.తిమోతి, కె.అప్పలనాయుడు పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్.సుందరరావు, వి.దాస్, చిన్నారావు, ఆనంద్ పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సామాజిక సేవా సంఘం చైర్మన్ కొట్టగుళ్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘం సభ్యులు కొట్టగుళ్లి రమాదేవి, వంతాల వసంతకుమారి, అల్లంగి వరహాలరాజు, జంపరంగి నాగేంద్ర, కర్రన్న పాల్గొన్నారు. బీజేపీ జిల్లా త్రీమెన్ కమిటీ ఇన్‌చార్జి పెనుమాక రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మఠం శాంతకుమారి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాంగి రాజారావు, కూడా కృష్ణారావు, సల్లా రామకృష్ణ, లకే అబ్బాయిదొర, పాపిడిరాజు, కుడుముల వెంకటరమణ పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఇన్‌చార్జి ఎంఈవో, హెచ్‌ఎం ఎస్.విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. పాడేరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఉపసర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, టీడీపీ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు, పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.యోగి, నవీన్, చిన్నబ్బాయి, గోపాలరాజు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, ఎంఈవో పీబీవీవీ ప్రసాద్, హెచ్‌డబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు, పీజీహెచ్‌ం సాగిన రామరాజు పడాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు లోచలి రామకృష్ణ, బొడు గంగరాజు, దేపూరి శశి కుమార్, కుడుముల వెంకట రమణ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభారతి, అధ్యాపకులు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, ఏరియా ఆస్పత్రిలో అంబేడ్కర్ చిత్రపటానికి సూపరింటెండెంట్ డాక్టర్ పి.ఇందిరా ప్రియాంక, వైద్యులు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బాలహాస్సేన్ రెడ్డి, బయ్యపురెడ్డి, జోగారావు, సందీప్ నాయక్, వైద్యులు రుక్మిణి, లావణ్య, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, ఉపాధ్యాయులు గసాడి పద్మనాభం, ముర్ల వెంకటరమణ, ఫారెస్టు ఉద్యోగి దారబాబు, మాజీ వైస్‌ఎంపీపీ బూసిర కృష్ణారావు పాల్గొన్నారు.



పాడేరురూరల్: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

అరకులోయలో...


అరకులోయలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర.... ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆర్టీసీ రీజియన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, జడ్పీటీసీ సభ్యురాలు రోష్ని, ఎంపీపీ ఉషారాణి పిలుపునిచ్చారు. అరకులోయలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు వారంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో 70 బైక్‌లతో భారీ ర్యాలీ చేశారు. మాల మహానాడు జిల్లా గౌరవాధ్యక్షుడు రత్నరాజు, అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు లెనిన్‌రాజు, కార్యదర్శి రవికుమార్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొయ్యూరులో..

మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ బడుగు రమేష్‌బాబు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నేతలు ఎస్.సూరిబాబు, ఎస్.సన్యాసిరావు, నర్సు పాపారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేంద్రపాలెం సచివాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి సర్పంచ్ సింహాచలం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే శరభన్నపాలెంలో సర్పంచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కొయ్యూరులో సర్పంచ్ మాకాడ బాలరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించి, స్వీట్స్ పంపిణీ చేశారు.

జి.మాడుగులలో..

భారత రాజ్యాంగ నిర్మాతఅంబేడ్కర్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ షణ్ముఖరావు, టీడీపీ కార్యాలయంలో ఎంపీపీ ఎల్. అప్పలరాజు, పార్టీ అధ్యక్షుడు వి.కొండలరావు, మద్దిగరువులో సర్పంచ్ మాలన్న తదితరులు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు.

సీలేరులో..

సీలేరు పోస్టాఫీసు సెంటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెన్‌కో అధికార్లు, ఇంజినీర్లు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎనర్జీ సెక్టర్ ఆఫీసర్ ఇన్ స్పెషల్ డ్యూటీ అధికారి ఏవీ సాంబశిరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస రెడ్డి, ఏడీఈ శ్రీనివాసరావు, తదితర్లు పాల్గొన్నారు.

అనంతగిరిలో...

మండల కేంద్రంలో అంబేడ్కర్ చిత్రపటానికి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాతను గుర్తు చేసుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే మండలంలోని పెదబయలు గ్రామం వద్ద ఏపీ దళిత కూలీ సంఘం ఆధ్వర్యంలోని అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గెమ్మెల రామస్వామి, కార్యదర్శి భీమన్న, మండల అధ్యక్షుడు మూర్తి పాల్గొన్నారు.


అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న శ్రావణ్‌కుమార్

జీకే వీధిలో..

మండలంలోని రింతాడ గ్రామంలో ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో గిరిజనులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ఆదివాసీ జేఏసీ నాయకులు మొట్టడం రాజుబాబు, నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మన్యపుత్ర యువజన సంఘం నాయకులు సూకరాజు, మురళీ భీమేశ్వర పడాల్, రమేశ్, చిన్నమ్ములు, వరలక్ష్మి, వేంకటరావు, జేఏసీ నాయకుడు రీమల పాల్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోన ఎల్లారావు, టీడీపీ నాయకుడు కొర్ర బలరామ్, వైసీపీ నాయకుడు కంకిపాటి గిరి పాల్గొన్నారు.

హుకుంపేటలో....

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు హుకుంపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ అంబేడ్కర్ చిత్రపటంతో ఈ ర్యాలీ సాగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చెల్లయ్య, సీపీఎం నేత టి.క్రిష్ణారావు, వైసీపీ నేత జి.సత్యం, బి.నీలకంఠం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


హుకుంపేటలో అంబేడ్కర్ చిత్రపటంతో ర్యాలీ

పెదబయలులో...

మండల కేంద్రంలో అంబేడ్కర్ పార్కు వద్ద సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజకీయ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు హాజరై అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వక్తలు అంబేడ్కర్ సేవలను కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు.


చింతపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, ఉద్యోగులు


కొయ్యూరు: రాజేంద్రపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ రమేష్‌బాబు


జి.మాడుగుల టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ అప్పలరాజు, చిట్టిబాబు తదితరులు

కెమికల్స్ రాపిడితోనే ప్రమాదం: డీజీ


కర్రలు పరిశీలిస్తున్న డీజీ మాదిరెడ్డి ప్రతాప్

కోటవురట్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కార్మికులు కెమికల్స్ వాడకంలో రాపిడి వలనే ప్రమాదం జరిగే అవకాశం ఉందని అగ్నిమాపక శాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ అన్నారు. మండలంలోని కైలాసపట్నంలో ఆదివారం బాణసంచా కేంద్రంలో జరిగిన పేలుడుతో సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. బాణసంచా కేంద్రం నడుపుతున్న రమణను రప్పించి ప్రమాదం ఎలా జరిగిందో ఆరా తీశారు. సామగ్రి తయారీ చేసే కెమికల్స్ వినియోగం, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు, తీసుకున్న చర్యలు, భవిష్యత్తుతో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆధ్యయనం చేశారు. ఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఊరికి దూరంగా పొలాల్లో ఉండడం ప్రజలు అదృష్టవంతులయ్యారన్నారు. లేదంటే ప్రాణనష్టం మరింత పెరిగేదన్నారు. బీడీలు కాల్చడం, మద్యం సేవించడం, సిబ్బంది నిర్లక్ష్యం వంటి కారణాలతో ఇటువంటి ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని, కాని ఇక్కడ కేంద్రం నిర్వాహకులు కార్మికులతో కలిసి పనిచేయడం వల్ల అంటువంటివి జరగలేదన్నారు. బాణసంచా తయారీ యూనిట్లు దగ్గరగా ఉండడంతో ప్రమాద తీవ్ర పెరిగిందన్నారు. రాష్ట్రంలో బాణసంచా తయారీ కేంద్రాలు ఉమ్మడి గోదావరి జిల్లాలు, అనకాపల్లి, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బాణసంచా కేంద్రాలను తనిఖీలు చేసి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెండు,మూడు ఎకరాలు ఉంటేనే బాణసంచా తయారీ కేంద్రాలకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఆయనతోపాటు జిల్లా అదనపు ఎస్పీ, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

‘ఎంఎల్‌హెచ్‌పీ రమ్యశ్రీ మృతి తీరని లోటు’

చింతపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెన్నవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(వెల్‌నెస్ సెంటర్) ఎంఎల్‌హెచ్‌పీ గసాడి రమ్యశ్రీ అకాల మరణం తీరనిలోటని ఏయూ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు అన్నారు. సోమవారం లోతుగెడ్డ జంక్షన్‌లో ఆమె అంత్యక్రియలు జరిగాయి. ఈకార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ స్థానికులు, అధికారుల మన్ననలు ఆమె అందుకున్నారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ బాషా మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పీ రమ్యశ్రీకి ప్రభుత్వ పరంగా అందాల్సిన రాయితీలు సకాలంలో అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనుషదేవి, లోతుగెడ్డ, కొరుకొండ, సప్పర్ల వైద్యాధికారులు లక్ష్మీకాంత్, శివప్రసాద్, సందీప్ పాడేరు ఎంపీహెచ్‌వో గుల్లెలి సింహాద్రి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యూవీ గిరి పాల్గొన్నారు.

ర్యాబీస్ వ్యాధితో ఎంఎల్‌హెచ్‌పీ మృతి

లోతుగెడ్డ పీహెచ్‌సీ పరిధిలోని బెన్నవరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్‌హెచ్‌పీ గసాడి రమ్యశ్రీ ర్యాబీస్ వ్యాధితో మృతి చెందినట్టు కేజీహెచ్ వైద్యులు నిర్ధారించారని వైద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. ఎంహెచ్‌హెచ్‌పీకి మూడు నెలల క్రితం చింతపల్లిలో వీధికుక్క కరిచిందన్నారు. రెండు రోజులు తరువాత ఆమె వ్యాక్సిన్ వేసుకోవడం జరిగిందన్నారు. అయితే ఆమెకు ర్యాబీస్ వ్యాధి సోకడం వల్లనే మృతి చెందినట్టు కేజీహెచ్ వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు.


ఎంఎల్‌హెచ్‌పీ రమ్యశ్రీ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణరావు, వైద్యాధికారులు

గోమంగి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని నిరసన

పెదబయలు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోమంగి పంచాయతీ కార్యదర్శి మనోజ్‌కుమార్ తరచూ విధులకు డుమ్మా కొడుతున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ మత్స్య కొండబాబు, పెసా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కేవలం ఒక్కసారి మాత్రమే పంచాయతీకి వచ్చారని ఆరోపించారు. కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పౌర సేవలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని వాపోయారు. అసలు గోమంగి పంచాయతీలో కార్యదర్శి ఉన్నారా? లేరా? అనే సందేహం కలుగుతుందని వారు చెప్పారు. స్థానిక సర్పంచ్ లేదా ఉప సర్పంచ్ ఆయనకు ఫోన్ చేసి సి విధులకు ఎందుకు రావడం లేదని అడిగితే ఆరోగ్యం బాలేదని, సెలవులో ఉన్నానని, వేరే చోటకు డిప్యుటేషన్ వేశారని చెబుతూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. అనంతరం కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబుకు వినతి పత్రాన్ని అందించారు.


పంచాయతీ కార్యదర్శిపై జడ్పీటీసీ సభ్యుడికి వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

ఆర్వీనగర్-పాలగెడ్డ రోడ్డు వేయండి


దుప్పులవాడ పంచాయతీ తీర్మానాన్ని కార్యదర్శికి అందజేస్తున్న దృశ్యం

సీలేరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఆర్వీనగర్-పాలగెడ్డ రహదారి నిర్మాణం చేపట్టాలంటూ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జీకేవీధి మండలం ధారకొండ, దుప్పులవాడ, సీలేరు పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులకు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు వినతిపత్రాలను అందజేశారు. ఈ మేరకు గ్రామసభల్లో తీర్మానం చేయాలని వారు కోరారు. రోడ్డు బాగో లేకపోవడంతో గర్భిణులు, అత్యవసర రోగులు, వ్యాపారులు, ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ధారాలమ్మ ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతీయుల రహదారి కష్టాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెసా అధ్యక్ష, కార్యదర్శులు చిట్టిబాబు, శెట్టి రాంబాబు, బాకూరి కోటేశ్వరరావు, కిల్లో ధర్మారావు, హోహన్ పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ టవర్ పనిచేసేలా చర్యలు చేపట్టండి

కొయ్యూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మంప గ్రామంలో ఏర్పాటు చేసిన బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎంపీటీసీ మాజీ సభ్యుడు బి.శివరామరాజు, తదితరులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎస్ఐ శంకరరావుకు వినతిపత్రాన్ని ఇచ్చారు. పదేళ్ల క్రితం ఇచ్చిన సెల్ టవర్ నుంచి సిగ్నల్స్ రాకపోవడంతో తరచూ ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

జాతరలో రోడ్డుకిరువైపులా దుకాణాలు పెట్టొద్దు : ఎస్ఐ

చింతపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):ముత్యాలమ్మ జాతరలో ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణాలను ఏర్పాటు చేయరాదని, వర్తకులు రాకపోకలకు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ ఎం. వెంకట రమణ తెలిపారు. ఈ మేరకు వర్తకులకు నోటీసులు జారీ చేశామన్నారు. ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరిగే జాతరలో అమ్మవారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు వర్తకులందరూ రహదారికి మూడు మీటర్ల దూరంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా మారెమ్మ ఉత్సవాలు ప్రారంభం


జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సీలేరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సీలేరు మారెమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను తమిళ పూజారి సుబ్రహ్మణ్యం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద మారెమ్మ మాలను ధరించిన సీహెచ్ పైడిరాజు దంపతులచే గణపతి, కుంకుమ పూజలు నిర్వహించారు. తర్వాత పులి పతాకాన్ని ధ్వజస్తంభంపై ఎగురువేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీలేరు, డొంకరాయి, మోతుగూడెం ప్రాంతాల్లో మారెమ్మ మాల ధారులు, మహిళలు తరలివచ్చారు.

జాతీయ స్థాయి థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్‌లో పతకాలు



పతకాలు సాధించిన బాలికలతో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ, తదితరులు

పాడేరురూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మణిపూర్‌లో జరిగిన 68వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ చాంపియన్ షిప్ థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో రాష్ట్రానికి అండర్-19 బాలికల కేటగిరిలో రెండు కాంస్య పతకాలు వచ్చినట్టు అల్లూరి జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వండలం కొండబాబు తెలిపారు. ఇంఫాల్‌లో జరుగుతున్న టోర్నీలో ఈనెల 13వ తేదీన జరిగిన బాలికల అండర్-19 కేటగిరిలో 62 కిలోల విభాగంలో ఎం.భానుప్రియ, 70 కిలోల విభాగంలో పి.దుర్గ విజేతలుగా నిలిచి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా టీం కోచ్, మేనేజర్లు పాంగి సూరిబాబు, మత్స్యరాస భూపతిరాజు, కమల కుమారి పాల్గొన్నారు.

వనుగుపల్లి పంచాయతీ కార్యాలయం ప్రారంభం


పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు భానుమతి

పాడేరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో వనుగుపల్లి పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీటీసీ సభ్యురాలు రేగం భానుమతి సోమవారం ప్రారంభించారు. అందుకుముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం.మీనాకుమారి మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి నాడు పంచాయతీ కార్యాలయానికి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.లిఖిత భార్గవి, ఉపసర్పంచ్ సింహాచలంనాయుడు, పెసా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రసాద్, ఆశ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పాతపాడేరు యువతికి అసోంలో డాక్టరేట్

పాడేరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని పాతపాడేరుకు చెందిన గిడ్డి తిరుమలదేవి అసోం అగ్రికల్చర్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొందింది. పాతపాడేరుకు చెందిన తిరుమలదేవి అసోం అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ పూర్ణిమదాస్ ఆధ్వర్యంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీంతో సోమవారం డాక్టరేట్‌ల ప్రధానం కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతుల మీదుగా తిరుమలదేవి డాక్టరేట్‌ను పొందారు. గిరిజన యువతి డాక్టరేట్ పొందడంతో స్థానికులు, ఆమె కుటుంబీకులు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


తిరుమలదేవికి డాక్టరేట్ ప్రధానం చేస్తున్న గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య



నర్సీపట్నం: బయపురెడ్డిపాలెంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న విజయ్



రోలుగుంట: కంచుగుమ్మలలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు



దేవరాపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే బండారు

వాడవాడలా అంబేడ్కర్‌కు ఘన నివాళులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల్లో బాబాసాహెబ్‌కు నివాళులర్పించారు. వాడవాడలా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను వివరించారు.



నర్సీపట్నం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

నర్సీపట్నం/నర్సీపట్నం అర్బన్/గొలుగొండ/కృష్ణాదేవిపేట/మాకవరపాలెం/నాతవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. నర్సీపట్నంలోని బయపురెడ్డిపాలెంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏరాటుచేసిన విగ్రహాన్ని సోమవారం కౌన్సెలర్ చింతకాయల రాజేశ్‌తో కలిసి ఆవిష్కరించారు. పెదబొడ్డేపల్లిలో డీసీసీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మూడో వార్డులో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి కాలనీలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. అలాగే చెట్టుపల్లి, ధర్మసాగరం, కె.లక్ష్మీపురం. ఓఎల్.పురం, వేములపూడి, మెట్టపాలెం, గబ్బాడ, నీలంపేట, దుగ్గాడ, అమలాపురం గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోపి, బండి నూకరాజు, మర్రా అప్పలరాజు, గేడం రమణ పాల్గొన్నారు.

గొలుగొండ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, సర్పంచ్ కసిపల్లి అప్పారావు, నాయకులు పొట్ల శ్రీను, చిట్ల చలపతిరావు, సరమండ వీరబాబు అంబేడ్కర్ విగ్రమానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కృష్ణాదేవిపేట, చోద్యం, గాధంపాలెం, నాగాపురం గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. కృష్ణాదేవిపేట బస్ షెల్టర్ దగ్గర విగ్రహానికి ఎంపీపీ మణికుమారి, సర్పంచ్ సుజాత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సర్పంచులు లోచల సుజాత, రఘురామ్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. మాకవరపాలెం మండలంలోని రాచపల్లి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆర్‌వై.పాత్రుడు, సర్పంచ్ రుత్తల సతారాముడు, దుంగలవానిపాలెంలో టీడీపీ నేత అల్లు రామునాయుడు, తామరంలో తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు అంబ్కేదర్ విగ్రాహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షుడు మర్రినాయుడు, నాయకులు అడిగర్ల రాంబాబు, జి.చక్రవర్తి, ఆర్.నారాయణమూర్తి, ఆంజనేయులు అంబేడ్కర్ నివాళులర్పించారు.

నాతవరంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, మాజీ ఎంపీపీ ఎస్.విజయ్‌కుమార్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెర్లోపాలెంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి రాజాన వీర సూర్యచంద్ర, మర్రిపాలెంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ వేడుకలలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ నాయకులు బి.సూరిబాబు, ఎస్.రామారావు, రంభా సత్యనారాయణ, అల్లు స్వామినాయుడు, మంకు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు

చోడవరం నియోజకవర్గంలో...

చోడవరం/రోలుగుంట/బుచ్చెయ్యపేట/రావికమతం: బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. చోడవరంలోని కొత్తూరు జంక్షన్‌లో సీఐటీయూ జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు, కార్యదర్శులు ప్రేమ్ చంద్రశేఖర్, గూనూరు వరలక్ష్మి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మీపురం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రేమచంద్రశేఖర్, పైడారావ్, రాంబాబు, జగ్గారావు పాల్గొన్నారు. అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో దళిత సంఘాల నాయకులు సియ్యాద్రి శ్రీనివాసరావు, దేముడు, వరప్రసాద్, మోర్త శ్రీను, ఎలకా మల్లిబాబు పాల్గొన్నారు.

రోలుగుంట మండలంలోని కంచుగుమ్మలలో గ్రామానికి చెందిన పరవాడ సత్యనారాయణదొర సమకూర్చిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు ఆవిష్కరించారు. బడుగు, బలహీన వర్గాలు, దళితుల సంక్షేమానికి అంబేడ్కర్ ఎన్నో పోరాటాలు చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుములూరు చంద్రమౌళి, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాడ చంద్ర, టీడీపీ నేత పరవాడ నారాయణదొర పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట మండలంలోని వడ్డాది గ్రామంలోని కాలనీల్లో అంబేడ్కర్ విగ్రహాలకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల



చోడవరంలో అంబేడ్కర్ విగ్రహాల ఎదుట నివాళులర్పిస్తున్న దృశ్యం

తాతయ్యబాబు, జడ్పీటీసీ సభ్యులు దొండా రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగుల అభ్యున్నతి కృషి చేసినన వ్యక్తి అంబేడ్కర్ అని ఈ సందర్భంగా తాతయ్యబాబు పేర్కొన్నారు. టీడీపీ నేత దొండా నరేశ్ పాల్గొన్నారు. బంగారుమెట్ట గ్రామంలో ఎమ్మెల్యే రాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, నాయకులు తమరాన దాసు, సాయం శేషు ఉన్నారు. రావికమతం మండలంలో ఊరూరా అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఎమ్మెల్యే రాజు అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళలర్పించారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా అందరూ నడవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్ల ఎదుట తహసీల్దార్ రమణ, ఎంపీడీవో వెంకన్నబాబు, సీఐ జి.కోటేశ్వరావు రాజ్యంగ నిర్మాతకు పూలాభిషేకం చేశారు. టి.అర్జాపు



బుచ్చెయ్యపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బత్తుల తాతయ్యబాబు

రంలో సర్పంచ్ మడగల ఫాల్గుణ, టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, కార్యదర్శి పాతాళ సత్యారావు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోట నీలవేణి, కోట గోవిందరావు, ఉగ్గిన శ్రీను, కోటసత్యనారాయణ, అంబేడ్కర్ యువజన సంఘ నాయకులు మల్లేటి రాజు, బుంగా బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల నియోజకవర్గంలో...

మాడుగుల/మాడుగుల రూరల్/దేవరాపల్లి/చీడికాడ/కె.కోటపాడు: మాడుగుల మండల కేంద్రంతో పాటు దేవరాపల్లి, కె.కోటపాడు మండలాల్లో అండేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగుజాడల్లో అందరూ నడవాలని కోరారు. అంతకు ముందు డప్పులు, వాలీబాల్ పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందించారు. జంపెన గ్రామంలో ఎంపీడీవో కె.అప్పారావు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, బీజేపి నాయకుడు పి.గంగయ్య, సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు, నాయకులు రంజిత్‌వర్మ, లెక్కల కాశిబాబు, డిల్లీ నానాజీ, పంచాడ శ్రీనివాసరావు, రొబ్బా మహేశ్, మరువాడ ఈశ్వర్రావు, ఎంఎం.దాసు పాల్గొన్నారు. దేవరాపల్లి మండలంలోని కాశీపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రిటైర్డ్ ఉద్యోగి దేవుపల్లి వీరేసు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బండారు ఆవిష్కరించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడదామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీజీ.కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, సర్పంచులు ఎ.వరలక్ష్మి, కర్రి పుష్ప, పాఠశాల కమిటీ చైర్మన్ వరలక్ష్మి, కోటాన రాంబాబు, ఆదిరెడ్డి చినకన్నబాబు, గుమ్మడిశ్రీరాం, వైసీపీ మండల అధ్యక్షుడు బూరే బాబూరావు, నానాజీ, నాగయ్యపేట, సీతంపేట గ్రామాల్లో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. కె.కోటపాడు రెల్లివీధిలో సంఘం నేత వడ్డాది కోటేశ్వరరావు అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. అయ్యన్న విద్యాసంస్థల ప్రాంగణంలో కరస్పాండెంట్ డాక్టర్ ఖాన్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి భవాని, మాజీ సర్పంచులు డోకల లక్ష్మినరసింహమూర్తి, బీజేపీ మండల అధ్యక్షురాలలు పైలా అమ్మాజీ, జనసేన నేత గోపి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చీడికాడ మండల కేంద్రంలో సర్పంచ్ గాలి సామాలమ్మ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ, బీజేపీ నాయకులు పోతల చిన్నంనాయుడు, జి.ముసలినాయుడు, డి.ఈశ్వరప్రసాద్, పల్లి అప్పలనాయుడు, గాలి బాలకృష్ణ పాల్గొన్నారు. వైసీపీ, దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంపీపీ కురచా జయమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు, సీడీసీ చైర్మన్ సుంకరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఖండివరం గ్రామంలో మాజీ ఎంపీపీ కళావతి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

సారా విక్రయాలపై ప్రత్యేక దృష్టి

మాడుగుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): నాటుసారా తయారీ, విక్రయాలపై ప్రత్యేక దృష్టిసారించామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎల్.ఉపేంద్ర తెలిపారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో సమావేశమయ్యారు. ప్రతీ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో నాటుసారా నిర్మూలనపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అలాగే మద్యం దుకాణదారులు నిబంధనలను అతిక్రమించి వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

చింతపండు ధర తగ్గుముఖం

సంతలో గత వారం కంటే తగ్గుదల

మాడుగుల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వారపు సంతలో చింతపండు ధర తగ్గుముఖం పట్టింది. పాడేరు ఏజెన్సీలోని సలుగు, దేవాపురం, వంట్లమామిడి, కక్కి, వంట్లమామిడి, పులుసుమామిడి, కందులపాలెం, ఈదులపాలెం తదిగర గ్రామాల్లో పండిన చింతపండును సోమవారం సంతకు గిరిజనులు తీసుకువచ్చారు. అయితే గత వారం కంటే ధర తగ్గడంతో వారు దిగాలు చెందారు. గత వారం సుమారు 30 కిలోల కావిడి చింతపండు రూ.3 వేలు అమ్ముడు కాగా, ఈ వారం రూ.2 వేల వరకు ధర పలికింది. అలాగే చింతబొట్టలు కావిడి గత వారం రూ.1500కు అమ్ముడు కాగా, ఈ వారం రూ.1300 మించలేదు. వర్షాల కారణంగా చింతపండు ధరలు తగ్గాయని గిరి రైతులు వాపోయారు.

బాధిత కుటుంబీకులకు విజయ్ పరామర్శ

మాకవరపాలెం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మాజీ ఉప సర్పంచ్ లాలం సర్వం కుటుంబ సభ్యులను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకవరపాలెంలో ఇటీవల చనిపోయిన ఇద్దరు నాయకుల వల్ల పార్టీకి పెద్ద లోటు ఏర్పడిందన్నారు. లాలం సర్వం ఇద్దరు కుమార్తెలను ఉద్యోగాలు వచ్చేవరకు చదివించే బాధ్యతను తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కౌన్సెలర్ చింతకాయల రాజేశ్, ఉప సర్పంచ్ లాలం రాము, రుత్తల నాని పాల్గొన్నారు.

ఉపాధి కూలీల నిరసన

చీడికాడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కొత్తమేట్ ఆధ్వర్యంలో పనులకు వెళ్లే ప్రసక్తి లేదని బైలపూడి గ్రామంలో ఉపాధి పథకం కూలీలు సోమవారం నిరసన తెలిపారు. వేతనదారులకు తెలియకుండా ఇంతవరకూ మేట్‌గా పనిచేస్తున్న చంద్రదేవిని అధికారులు తొలగించి కొత్తగా గాడి వరలక్ష్మిని సరికాదని వారు పేర్కొన్నారు. కొత్తమేట్ ఆధ్వర్యంలో పనులు చేసేది లేదని సుమారు 40 మంది వేతనదారులు తేల్చిచెప్పారు. మేట్‌ను మార్చినప్పుడు వేతనదారులతో సమావేశం నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తగదని మండిపడ్డారు. ఈ సమస్యను పరిష్కరించేవరకూ పనులకు వెళ్లబోమని వారు తేల్చి చెప్పారు.

వడ్డాదిలో గ్రామసభ

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డాది గ్రామంలో సోమవారం గ్రామసభ జరిగింది. ఈ సభలో పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. జల్‌జీవన్‌మిషన్ పనులు చేపట్టి తాగునీరు అందించాలని, అంగన్‌వాడీ భవనాలు, డ్రైన్‌ల నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరారు. టీడీపీ వడ్డాది అధ్యక్షుడు దొండా నరేశ్ స్పందిస్తూ సచివాలయ ఉద్యోగల కొరతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఉప సర్పంచ్ దాడి సూర్యనాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దొండా లలితానారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు ఇంటి అప్పారావు, ఈవో లోవరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేటలో..

కృష్ణాదేవిపేట: గ్రామాల అభివృద్ధి కోసం సభ నిర్వహిస్తున్నామని ఈవోపీఆర్డీ కె.శ్రీనివాసరావు చెప్పారు. సోమవారం ఏఎల్‌పురం, నాగాపురం గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, గత ఏడాది చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గ్రామంలో సమస్యలపై చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు కె.శ్రీనివాస్, అశోక్, సర్పంచులు లోచల సుజాత, రఘురామ్, ఎంపీటీసీ సభ్యుడు చింతల బుల్లిప్రసాద్, టీడీపీ నాయకులు బొడ్డు జమీలు, బొప్పన ప్రసాద్, వరహాలబాబు, వార్డుమెంబర్లు శ్రీదేవి, హవినాష్ తదితరులు పాల్గొన్నారు.

65 మందికి కంటి తనిఖీలు

చీడికాడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 65 మందికి డా.సత్యవతి కంటి వైద్య పరీక్షలు చేశారు. 30 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించనున్నామని క్యాంపు కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్ తెలిపారు.

తాగునీటి కొరత నివారించాలి

రోలుగుంట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో తాగునీటికి కొరత నివారించాలని ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ కోరారు. పోలీసు స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన తాగునీటి మినీ ట్యాంకును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏయే వీధుల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారో, అక్కడ వాటర్ ట్యాంకును నిర్మించి సరఫరా చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరావు, సత్యనారాయణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న గ్రామస్థులు

నర్సీపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘం పరిధిలోని అప్పలన్నదొరపాలెంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. తప్పెటగుళ్లు, కోలాటం ప్రదర్శనలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్పీకర్ దంపతులకు గ్రామస్థులు జ్ఞాపికను అందజేశారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

నర్సీపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 25వ వార్డులో సోమవారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ జరిగింది. వార్డు కౌన్సెలర్ చింతకాయల రాజేశ్, 25వ వార్డు కౌన్సెలర్ పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వార్డు ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. వార్డులో నిత్యం రద్దీగా ఉండే సరస్వతీ ప్రెస్ రోడ్డులో సమస్యలు పరిష్కరించడానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

▸▸ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



మరిడిమాంబను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు, నాయకులు

కె.కోటపాడు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికత కార్యక్రమాలతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చెప్పారు. మండలంలోని ఆర్లి గ్రామంలో సోమవారం మరిడిమాంబ ఆలయ ప్రారంభం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అందరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని కోరారు. కాగా, అమ్మవారిని ఉదయం నుంచి భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు రొంగలి మహేశ్, సర్పంచ్ బోళం సందీప్, నాయకులు దాడి ఎరుకునాయుడు, బుల్లి దొర, పూడి నారాయణమూర్తి, జూరెడ్డి రాము, డోకల లక్ష్మి నరసింహమూర్తి, కన్నూరు సూర్యనారాయణ పాల్గొన్నారు.

రూ.1.5 కోట్లతో తాండవ కాలువల్లో పూడికతీత

తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ సత్యనారాయణ

నాతవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం నిధులు రూ.కోటి 50 లక్షలతో తాండవ కుడి, ఎడమ కాలువల్లో పూడితతీత పనులు చేపడుతున్నట్టు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ తెలిపారు. ఈ పనులకు టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, అధికారులతో కలసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో ప్రస్తుతం తాండవ రిజర్వాయర్‌కు సంబంధించి రూ.2.1 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే తాండవ కుడి, ఎడమ కాలువల గట్లపై తుప్పలు తొలగిస్తున్నట్టు చెప్పారు. వచ్చే ఖరీఫ్ పంటకు ఆయకట్టు ద్వారా శివారు భూములకు కూడా సాగునీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కొండజీ, తాండవ డీసీ ప్రెసిడెంట్ ఎం.సత్యప్రసాద్, సర్పంచ్ ఎస్.చింతల్లి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు రేగటి మంగ, నాయకులు ఎస్.మరిడేశ్వరరావు, గంటా శ్రీనివాసరావు, కె.దివాణం, కె.గోవిందరావు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



పూడికతీత పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ సత్యనారాయణ

కొత్తకోట ఎస్సీ కాలనీలో విషాదఛాయలు

కాకినాడలో రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి..

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



దుర్గాప్రసాద్ (ఫైల్)

రావికమతం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రావికమతం కొత్తకోట ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో ఆ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీనికి సంబంధించి మృతుని బంధువులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని కొత్తకోట గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన ఎద్దు దుర్గాప్రసాద్(24), గుడాల నవదీప్, కనికెళ్ల దేవరాజ్‌లు కాకినాడ జిల్లా ఉప్పాడ సమీపంలో మూలపేట వద్ద చేపల ఫ్యాక్టరీలో కూలి పనికి వెళ్లారు. ఆదివారం రాత్రి పనులు ముగించుకొని బైక్‌పై సమీపంలోని వారి ఇంటికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ బలంగా ఢీకొంది. దీంతో దుర్గాప్రసాద్‌కు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చుని మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై ఉప్పాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన దుర్గాప్రసాద్ మృతదేహానికి పిఠాపురం ప్రభుత్వాస్పత్రి పోస్టుమార్టం నిర్వహించి కొత్తకోటకు తీసుకొచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కేజీహెచ్‌కు వేళంగి రాజు తరలింపు



చికిత్స పొందుతున్న గంపెన సూరిబాబును పరామర్శిస్తున్న సీపీఎం, ఐద్వా నాయకులు

నర్సీపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వేళంగి రాజుని మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. పేలుడు ప్రమాదంలో రాజుతోపాటు భార్య సంతోషి, కుమార్తె షరోణి కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలం నుంచి సంతోషి, షరోణిను ఆదివారం మధ్యాహ్నమే కేజీహెచ్‌కి తరలించారు. రాజును నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. సోమవా రం ఇక్కడి నుంచి విశాఖ పంపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో గంపెన సూరిబాబు. సంగరాతి శ్రీను చికిత్స పొందుతున్నారు.

కాగా ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీను, సూరిబాబులను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అడిగర్ల రాజు, ఐద్వా నాయకులు గౌరీ, సూర్యప్రభ సోమవారం పరామర్శించారు. క్షతగాత్రులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రూ.14 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రాజు

చోడవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 29 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి రూ.14 లక్షల సాయానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, జనసేన నాయకులు సిరిపురపు రమేశ్, మాజీ ఎంపీపీ పెదబాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కనిశెట్టి మత్స్యరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీశంకర్, నాయకులు రొంగలి రమణ, దేవరపల్లి వెంకటఅప్పారావు, సకురు కోటేశ్వరరావు, గూనూరు మూలినాయుడు పాల్గొన్నారు.

బాణసంచా తయారీ కేంద్రం తనిఖీ



బాణసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

చోడవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కైలాసపట్నం బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి సోమవారం స్థానిక మందుగుండు తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తయారీ కేంద్రంలో ఉన్న సౌకర్యాలు, ముందస్తు జాగ్రత్తలపై ఆరా తీశారు. అలాగే కేంద్రం నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. బాణసంచా తయారీ కేంద్రం, నిల్వ కేంద్రాల వద్ద రక్షణ ఏర్పాట్లు చేయాలని డీఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ అప్పలరాజు, ఎస్ఐలు నాగకార్తీక్, జోగారావు పాల్గొన్నారు.

జీజే కళాశాల విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు

నర్సీపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. రావికమతం మండలం మేడివాడ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సిరసపల్లి దొరబాబు, పద్మ కుమార్తె హరిత ఎంఎల్‌టీ విభాగంలో 1000/989 మార్కులు సాధించింది. బీఎస్సీ ఎంఎల్‌టీ చేయాలన్నదే తమ లక్ష్యమని ఈ సందర్భంగా హరిత 'ఆంధ్రజ్యోతి'కి తెలిపింది. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, సింహాచలం కుమారుడు జర్మియా మౌళికిరణ్ బ్యాంకింగ్ రిటైల్ అండ్ మేనేజ్‌మెంట్ (బీఅండ్ఆర్ఎం) గ్రూపులో 1000/978 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచాడు. బుధవారం అమరావతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇంటర్ విద్యా శాఖ కమిషనర్ కృతిక్ శుక్లా చేతుల మీదుగా వీరు అవార్డులు అందుకోనున్నారు. ఈ మేరకు విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకులు అభినందించారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

భావోద్వేగాలు నిండిన చిత్రం



- ప్రదీప్ చిలుకూరి

'రాజా చెయ్యివేస్తే' ఫేమ్ ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్ రామ్ కథానాయకుడిగా నటించారు. ఎన్టీఆర్ ఆర్ట్ బేనర్‌పై అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈనెల 18న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. "కల్యాణ్‌రామ్‌తో ఓ మాస్ సినిమా చేద్దామని ఆలోచిస్తున్న సమయంలో ఓ ఆసక్తికరమైన ఐడియా పుట్టింది. వెంటనే ఆ లైన్‌ను కల్యాణ్‌రామ్‌కు చెబితే, ఆయనకు నచ్చింది. కానీ, అందులో తల్లి పాత్రలో విజయశాంతి నటిస్తేనే ముందుకు వెళ్దామని చెప్పారు. విజయశాంతికి కూడా తన పాత్ర నచ్చడంతో అంగీకరించారు. ఈ సినిమాలో క్లైమాక్స్ కీలకం. ఓ తల్లి కోసం తనయుడు ఏం చేసినా తక్కువే అని చూపించే పతాక సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. 'అమిగో', 'డెవిల్' లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసిన తర్వాత కల్యాణ్‌రామ్ చేసిన పూర్తి స్థాయి యాక్షన్ చిత్రమిది. భావోద్వేగాలు, అద్భుతమైన పోరాట ఘట్టాలు గల ఈ సినిమా మాస్ ఆడియెన్స్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులకూ నచ్చుతుంది. కల్యాణ్‌రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు, సంభాషణలు, సంగీతం ఈ సినిమాకు ప్రధానాకర్షణ. తప్పకుండా విజయం సాధిస్తుంది" అని చెప్పారు.

సరికొత్త అనుభూతినిస్తుంది



- సంపత్‌నంది

దర్శకుడు సంపత్‌నంది దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. 2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. ఈ చిత్రానికి సంపత్ నంది కథను అందించి సమర్పకుడిగా వ్యవహరించారు. అశోక్ తేజ దర్శకత్వంలో మధు నిర్మించారు. ఈ నెల 17న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు సంపత్‌నంది. "ఈ సినిమా మొదటి భాగం తీస్తున్నప్పుడు పార్ట్ 2 గురించి ఆలోచించలేదు. కానీ చివరలో లీడ్ అయితే ఇచ్చాం. మొదటి భాగంలో హెబ్బా క్యారెక్టర్ సినిమాకే ప్లస్ అయ్యింది. అందుకే ఇందులో దుష్టశక్తితో పోరాడేందుకు ఓ బలమైన ఫిమేల్ క్యారెక్టర్ ఉంటే బాగుంటుందనిపించి తమన్నా పాత్రను సృష్టించాం. ఓ ఆత్మకు, సూపర్ నేచురల్ పవర్స్‌కు మధ్య జరిగే ఆసక్తికరమైన పోరు ఈ సినిమా కథాంశం. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతిని పంచుతుంది. ఈ కథను రాసేందుకు చాలా పరిశోధన చేశాం. శివశక్తి, నాగసాధువులుగా మారతారని, శివాలయాలను శుద్ధి చేస్తారని.. ఇలా ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ఆ క్రమంలోనే ఈ సినిమాలో శక్తిమంతమైన నాగసాధు పాత్ర తయారైంది. తమన్నా ఇందులో తన లుక్ కోసం చాలా శ్రమించారు. సినిమాలో గ్రాఫిక్స్ పార్ట్ అధికంగా ఉంటుంది. ఆ విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతాయి. దర్శకుడు అశోక్ ప్రతిభావంతుడు. ఆయన మేకింగ్ అదిరిపోతుంది" అని చెప్పారు.

మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది



నాని

నాని కథానాయకుడిగా 'హిట్' చిత్రాల ఫేమ్ శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్ 3'. శ్రీనిధి శెట్టి కథానాయిక. వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే ఒకటిన చిత్రం విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై అంచనాలను తారస్థాయికి తీసుకెళ్లాయి. సోమవారం చిత్రట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాని మాట్లాడుతూ "ఈ మధ్య వస్తున్న సినిమాల ట్రైలర్‌లు ఆ సినిమాల విడుదలకు ఒక రోజో.. రెండు రోజుల ముందో వస్తున్నాయి. కానీ, ఒకప్పుడు ట్రైలర్‌లు సినిమా విడుదలకు 20 రోజుల ముందే విడుదల అయ్యేవి. అందుకే ఆ పాత రోజుల్ని గుర్తుచేయాలనే ట్రైలర్‌ను ముందుగానే విడుదల చేశాం. తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఓ సరికొత్త జానర్‌లో చేసిన చిత్రమిది. కొత్తగా ప్రయత్నించిన ప్రతీసారి ప్రేక్షకులు గెలిపించారు. మే ఒకటిన మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది. నేను యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వాళ్లంతా ఆ రోజు థియేటర్లకు వచ్చేయండి. నేను లవ్‌స్టోరీలు, ఫీల్ గుడ్, కామెడీ, కుటుంబ చిత్రాలు చేయాలనుకునే వారు ఆ రోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులకు పూనకాలు తెప్పిస్తాయి" అని చెప్పారు. "సినిమా యూనిక్‌గా ఉంటుంది. నాని నటన ఈ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తుంది. ప్రతీ సన్నివేశం విజిల్స్ కొట్టేలా ఉంటుంది. 'అర్జున్ సర్కార్' ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాడు" అని దర్శకుడు శైలేష్ కొలను చెప్పారు.

విజువల్ వండర్



'అమరన్'తో సూపర్‌హిట్ అందుకున్న తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న చిత్రం 'మదరాసి'. ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మి మూవీస్ నిర్మిస్తోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. సెప్టెంబరు 5న చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: సుదీప్ ఎలామోన్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకు?



ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకని నటి సమంత ప్రశ్నించారు. కథానాయికలు ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. సినీ పరిశ్రమలో నెలకొన్న ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'హీరో, హీరోయిన్ సమాన ప్రాతినిథ్యం ఉన్న పాత్రల్లో నటించినప్పటికీ పారితోషికం విషయంలో మాత్రం వ్యత్యాసం ఉంటోంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదొకటి. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను' అని చెప్పారు.

జాట్ దర్శకుడికి తమిళుల హెచ్చరిక



బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇటీవలె విడుదలైన ఈ చిత్రాన్ని బహిష్కరించాలని కోరుతూ సోషల్ మీడియా 'ఎక్స్'లో 'బాయ్‌కాట్ మూవీ' హ్యాష్ ట్యాగ్ వైరల్ అవుతోంది. ఎల్‌టీటీఈని ఒక ఉగ్రవాద సంస్థగా ఈ సినిమాలో చిత్రీకరించారంటూ కొందరు తమిళులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో అడుగుపెడితే దర్శకుడు గోపీచంద్ మలినేనికి తగిన బుద్ధి చెబుతామంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ సినిమాలో ఎల్‌టీటీఈ పేరు ప్రస్తావించనప్పటికీ ఆ మార్క్ చూపుతూ సినిమా తీశారని కొందరు తమిళులు ఆరోపిస్తున్నారు.

తమిళ భాషకు డిజిటల్ మెమోరియల్



ప్రపంచ ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తమిళానికి మరింత గుర్తింపు తెచ్చేలా 'డిజిటల్ మెమోరియల్'ని రూపొందించనున్నట్లు సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ వెల్లడించారు. తమిళ నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన సందేశాన్ని వెల్లడిస్తూ, 'ప్రపంచ స్థాయి భాషలలో పరిణామం చెందుతూ అత్యంత శక్తిమంతమైన భాషగా తమిళం గుర్తింపు పొందింది. తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో తమిళ సంఘాల కృషి ముఖ్యమైనది. భాషను బలోపేతం చేయడంతో పాటు సవరణలు చేయడం ద్వారా దానిని సుసంపన్నం చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించాయి. వినూత్నమైన, అర్థవంతమైన మార్గాల్లో తమిళ భాషను తరువాతి తరానికి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనకుంది. తమిళ సాహిత్యం, సంస్కృతులను డిజిటలీకరణ చేసేందుకు, తమిళ భాషకు మరింత గౌరవం కల్పించేలా తమిళ సాహిత్యాన్ని వివిధ రూపాల్లో ప్రదర్శించేందుకు ఏఆర్‌ఆర్ ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్మెంట్ (ఏఆర్‌ఆర్ స్టూడియో) కృషి చేస్తుంది. తమిళ గౌరవాన్ని డిజిటల్ రెండరింగ్‌గా తయారు చేసేపనిలో నిమగ్నమై ఉంది. ఇది తమిళ భాష భవిష్యత్‌కు ఒక గర్వకారణంగా నిలుస్తుందని భావిస్తున్నాం' అని రెహ్మాన్ పేర్కొన్నారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

బాలీవుడ్ చిత్రంలో పృథ్వీరాజ్



'ఎల్-2:ఎంపురాన్' చిత్రంతో దర్శకుడిగా విజయం సాధించారు మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పుడు బాలీవుడ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. మేఘనా గుల్జార్ నిర్మించనున్న 'దైరా' అనే మూవీలో పృథ్వీరాజ్ శక్తిమంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనాకపూర్‌ని ఎంపిక చేశారు. ఈ సినిమా గురించి పృథ్వీరాజ్ మీడియాతో మాట్లాడుతూ 'స్క్రిప్ట్ వినగానే ఆసక్తిగా అనిపించింది. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే పాత్ర నాది. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సినిమాలో నటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టుపై కరీనా కూడా ఆనందం వ్యక్తం చేశారు' అని చెప్పారు.

ఏదో జరిగినే యెద లోపలా..



రాహుల్ విజయ్, నేహా పాండే జంటగా అశోక్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఖేల్ ఖతమ్ దర్వాజ బంద్'. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అర్జున్ దాస్యన్ నిర్మించారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా నుంచి 'ఏదో ఏదో..' అనే పాటను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. పూర్ణాచారి సాహిత్యానికి సురేశ్ బొబ్బిలి సంగీతం సమకూర్చారు. కార్తీక్, హరిణి ఆలపించారు. 'ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసినే, నిన్నా మొన్నా లేదే..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.

వేశ్య పాత్ర... రీ ఎంట్రీ!



శివాజీ, నవదీప్, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'దండోరా'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'కలర్‌ఫోటో', 'బెదురులంక 2012' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ చిత్రానికి నిర్మాత. ఈ చిత్రం రెండో షెడ్యూల్ శరవేగంగా సాగుతోంది. 25 రోజులపాటు కొనసాగే చిత్రీకరణలో నటి బిందు మాధవి భాగమయ్యారు. చాలా కాలం తర్వాత బిందు మాధవి ఈ సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- అనకాపల్లిలో త్వరలో ఎస్సీ భవనం, స్టడీ సర్కిల్
- జయంతి సభలో హోం మంత్రి వంగలపూడి అనిత

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాజ్యాంగ నిర్మాత 134వ జయంతిని సోమవారం స్థానిక ఎస్‌ఆర్ శంకరన్ భవనంలో నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటం వద్ద మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అందరికీ సమానత్వం, నిమ్నవర్గాల స్వేచ్ఛ కోసం పరితపించిన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. దేశం ఏకతాటిపై నడుస్తుండడానికి ఆ మహనీయుడు రచించిన భారత రాజ్యాంగమే కారణమని అన్నారు. నేటి సమాజానికి ఆయన స్ఫూర్తిదాయకమని, అంబేడ్కర్ సిద్ధాంతాలను పాటించడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవమన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ భవనం, విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్ త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్టు మంత్రి అనిత చెప్పారు. కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ, చదువుకుంటే అత్యున్నత స్థానానికి చేరుకోవచ్చుడానికి అంబేడ్కర్ జీవితమే ఉదాహరణ అని అన్నారు. వివిధ దేశాల్లో రాజ్యాంగాలను అధ్యయనం చేసి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మన కోసం రూపొందించారన్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, అంబేడ్కర్ దళితులకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకూ ఆదర్శనీయులని కొనియాడారు. ఆయన భావాలు, ఆలోచనలు నిత్యం అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ఎం.జాహ్నవి, ఆర్డీవో షేక్ ఆయాషా, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ కె.రాజేశ్వరి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డీఎస్పీ ఎం.శ్రావణి, రేబాక మధుబాబు, డొక్కా నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న హోం మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, మళ్ల సురేంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజేశ్వరి

'ఆంధ్రజ్యోతి' లక్కీడ్రా విజేతకు చెక్కు అందజేత



విజేత మోహిత్‌కు చెక్కు అందిస్తున్న 'ఆంధ్రజ్యోతి' బ్రాంచి మేనేజర్ రామకృష్ణారావు

- తొలి బహుమతిగా బైక్ సొంతం చేసుకున్న వీవీఎస్ మోహిత్

విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లోని 'ఆంధ్రజ్యోతి' పాఠకులకు కోటి రూపాయల విలువైన బహుమతులతో నిర్వహించిన కార్ అండ్ బైక్ రేస్ విజేతలకు యాజమాన్యం బహుమతులను అందిస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ రేస్‌లో తొలి స్థానంలో నిలిచి, మోటార్ బైక్‌ను సొంతం చేసుకున్న వీవీఎస్ మోహిత్, అతడి తల్లి రేణుకకు సోమవారం 'ఆంధ్రజ్యోతి' బ్రాంచి మేనేజర్ కె.రామకృష్ణారావు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సర్క్యులేషన్ విభాగం డీసీఎం బీవీవీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో ఆరు మృతదేహాలకు పోస్టుమార్టం

నర్సీపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణసంచా కేంద్రంలో సంభవించిన పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఆరుగురి మృతదేహాలకు స్థానిక ప్రాంతీయ ఆస్పత్రి మార్చురీలో పోస్టుమార్టం పూర్తి చేసి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదంలో మృతిచెందిన దాడి రామలక్ష్మి, పురం పాప, గంపెన వేణుబాబు సేనాపతి పైడినాయుడు ఉరఫ్ బాబూరావు, అప్పికొండ తాతబ్బాయి, సంగరాతి గోవింద్ మృతదేహాలను ఏరియా ఆస్పత్రికి తరలించిన విషయం తెలిసిందే. పోలీసులు పంచనామా పూర్తి చేసిన తర్వాత ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధాశారద, వైద్యులు కలిసి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేశారు.

ఒత్తిడి కారణంగానే పేలుడు

... 5వ పేజీ తరువాయి

అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్థు సహకారంతో మంటలను అదుపుచేశారని పేర్కొన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు ఎస్పీ చెప్పారు. క్షతగాత్రుల్లో ఆరుగురు విశాఖ కేజీహెచ్‌లో, ఇద్దరు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. పేలుడు ఘటనపై విచారణకు వైద్య, ఆరోగ్య, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. విచారణ తరువాత ఇచ్చే నివేదికను ప్రభుత్వానికి ఇస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ దేవానంద్, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చినభీమవరంలో 110 ఎకరాలు కబ్జా



కబ్జా చేసిన భూమి ఇదే

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని చినభీమవరం పంచాయతీలో సుమారు 110 ఎకరాలు అనకాపల్లికి చెందిన వ్యాపారి, స్థానిక టీడీపీ నేత ఆక్రమణలో ఉన్నాయి. 173 సర్వే నంబర్‌లో కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు పట్టాలు ఇప్పించి ఈ భూములను ఇద్దరు వ్యక్తులు అనుభవిస్తున్నారని తెలిసింది. యువతకి ఉపాధి లక్ష్యంగా సెజ్ ఏర్పాటుకు గత ప్రభుత్వం సర్వే ప్రారంభించింది. సెజ్‌కు తాము ససేమిరా ఒప్పుకోమని స్థానిక నాయకులు, ప్రజలతో అధికారులకు చెప్పించారు. దీనికితోడు నిరసన వ్యక్తం చేయించి ప్రజలను రెచ్చగొట్టి సర్వే జరగకుండా అడ్డుకున్నారు. దీంతో సెజ్ అభిప్రాయాన్ని విరమించుకున్నారు. ఇదే అదనుగా ఆలయ భూముల్లో చొరబడి చుట్టూ కంచె వేసి జీడి, కొబ్బరి మొక్కలు వేసి అనుభవిస్తున్నారు. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే జరగకుండా స్థానిక నాయకులు అడ్డగించారు. ఆక్రమణల పర్వం బయటకు వస్తుందని, బండారం బయటపడుతుందని మండలంలో అన్ని గ్రామాల్లో రీసర్వే జరిగినప్పటికీ చినభీమవరంలో రీసర్వే జరగకుండా భూబకాసురులు అడ్డగించారు. ప్రస్తుతం రీసర్వే చేసి 110 ఎకరాల్లో లబ్ధిదారులను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని, ప్రస్తుతం పట్టాలున్న భూమి లేనివారికి భూబకాసుల చేతిలో ఉన్న భూములను పేదలకు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. దీనిపై తహసీల్దార్ ఎం.లక్ష్మిని వివరణ కోరగా భీమవరంలో భూ సమస్యలు, ఆక్రమణలు తమ దృష్టికి వచ్చాయని, ఆ భూములు సర్వేచేసి ఆక్రమణలను తొలగించి స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

మత్స్యకారులకు భరోసా

... 5వ పేజీ తరువాయి

పరవాడ, అచ్యుతాపురం, రాంబిల్లి, నక్కపల్లి, ఎస్‌రాయవరం, పాయకరావుపేట మండలాలు వున్నాయి. ఆయా మండలాల్లోని పూడిమడక, బంగారమ్మపాలెం, రాజయ్యపేట, బోయపాలెం, రేవుపోలవరం, ముత్యాలమ్మపాలెం, వెంకటనగరం, రాజానగరం, కొత్తపట్నం, వాడ నర్సాపురం, పాల్మన్‌పేట, కొర్లయ్యపాలెం, డీఎల్‌పురం, గజపతినగరం, పెదతీనార్ల గ్రామాల్లో సముద్రంపై చేపల వేట సాగించే మత్స్యకారులు ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీ అర్ధరాత్రి నుంచి జూన్ 14వ తేదీ అర్ధరాత్రి వరకు సముద్రంలో చేపలు, రొయ్యలు, ఇతర సంపద వేటపై ప్రభుత్వం నిషేధం విధించింది. గత ఏడాది జిల్లాలో 2,168 మంది మత్స్యకారులు చేపల వేట నిషేధ భృతికి అర్హులుగా మత్స్యశాఖ అధికారులు గుర్తించారు. ఈ ఏడాది ఇంకా ఎక్కువ మంది వుంటారని అధికారులు చెబుతున్నారు. డీజిల్ ఇంజన్‌తో నడిచే పడవకు ఆరుగురు, తెడ్డుతో నడిచే పడవకు ముగ్గురు, సోనాబోట్లు (ట్రాలర్లు)కు ఎనిమిది మంది చొప్పున వేట నిషేధ భృతికి అర్హులుగా ప్రభుత్వం గుర్తిస్తుంది. ఈ మేరకు జిల్లాలో వున్న మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున రూ.4,33,60,000 వేట నిషేధ భృతి కింద అందనున్నది.

పొట్ట నింపుతున్న వృత్తే ప్రాణాలు తీసింది!

... 5వ పేజీ తరువాయి

బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం సంభవించిన పెనువిస్ఫోటనంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. చిన్న ఏమరుపాటువల్ల జరిగిన పేలుడు ఎనిమిది కుటుంబాలను దిక్కుతోచని స్థితిలో నెట్టివేసింది. మొత్తం ఎనిమిది మంది మృతుల్లో ఆరుగురు కోటవురట్ల మండలానికి చెందిన వారు కావడం గమనార్హం. వీరిపైనే ఆధారపడిన కుటుంబ సభ్యులు వీధినపడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బాణసంచా కేంద్రాన్ని నిర్వహిస్తుండగా, వీరిలో ఇద్దరు మృతిచెందారు. మరొకరు ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య పోరాడుతున్నారు. మృతిచెందిన వారిలో మిగిలిన కుటుంబాల పరిస్థితి కూడా దయనీయంగా మారింది.

టీచర్ల బదిలీలకు రంగం సిద్ధం

... 5వ పేజీ తరువాయి

అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించి, వారికి బదిలీలు చేపడతారు. కాగా ఈ పర్యాయం భారీగా స్థాన చలనం కలగనున్నదంటున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 2017లో భారీగా బదిలీలు జరిగాయి. అప్పట్లో బదిలీలు జరిగిన స్కూల్ అసిస్టెంట్, సెకండరీగ్రేడ్ టీచర్లంతా ఒకేచోట ఎనిమిదేళ్లు పూర్తిచేసుకున్నారు. అందువల్ల విధిగా వీరికి ఆయా చోట్ల నుంచి స్థాన చలనం కలుగుతుంది. ఈ నేపథ్యంలో 1,000 నుంచి 1,200 మందికి బదిలీలు జరిగే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు అంచనా వేస్తున్నాయి.

వెబ్‌సైట్‌లో హెచ్‌ఎంల పదోన్నతుల సీనియారిటీ జాబితా

విశాఖ జోన్ పరిధిలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూలు అసిస్టెంట్ పోస్టు నుంచి గెజిటెడ్ గ్రేడ్-2 హెచ్‌ఎంలుగా పదోన్నతి కోసం రూపొందించిన తాత్కాలిక సీనియారిటీ జాబితాను 'ఆర్‌జేడీఎస్‌ఈవీఎస్‌వీ.కామ్' వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పాఠశాల విద్యా శాఖ విశాఖ ఆర్‌డీ బి.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ జాబితాపై ఈనెల 19వ తేదీ సాయంత్రంలోగా అభ్యంతరాలు తెలపాలని కోరారు. అన్ని ఆధారాలతో అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	110.00
లైవ్ ధర	130.00
విత్ స్కిన్	230.00
స్కిన్ లెస్	240.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	420
విజయనగరం	424
శ్రీకాకుళం	424